



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 198 పేజీలు : 8+8 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి సోమవారం 24 మార్చి 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

## చిక్కుల్లో టాలీవుడ్ స్టార్ హీరోలు!



- బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ పై ఫిర్యాదు
- తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ కలకలం
- ఇప్పటికే పలువురు సినీ తారలపై కేసు
- బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ పై రామారావు అనే వ్యక్తి ఫిర్యాదు
- ఫన్88 బెట్టింగ్ యాప్ కు ప్రచారం చేశారంటూ ఆరోపణ

హైదరాబాద్ పెన్ పవర్:బెట్టింగ్ యాప్స్ వ్యవహారంల టాలీవుడ్ లో కలకలం రేపుతోంది. ఇప్పటికే పలువురు సెలెబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. తాజా గా అగ్రహీరోలు బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ పైనా ఫిర్యాదు చేసారు. వీరు బెట్టింగ్

వివరాలు 2లో..

## బీదర్లో కేసీఆర్‌కు దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్...

# ఆ డబ్బులు పంచే గెలిచారు

- అక్కడ ప్రింట్ చేసినవే ఎన్నికల్లో పంచారు
- బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అప్పుల పాలు
- హామీలు నెరవేర్చకుంటే కాంగ్రెస్‌కు పుట్టగతులుండవ్
- కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ పెన్ పవర్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ బీదర్‌లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్‌ను నడిపించాడని.. ఆ దొంగ నోట్లు పంచే బీఆర్ఎస్ ఎన్నికల్లో గెల్చిందని ఆరోపించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలకు ఆదివారం కరీంనగర్లో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చీఫ్ గెస్ట్‌గా హాజరై ప్రసంగించారు.

డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా దక్షిణాది రాష్ట్రాలు శనివారం చెన్నైలో భేటీ కావడంపై బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. దేశానికి ఎక్కువ ఆదాయం దక్షిణాది రాష్ట్రాల నుంచే వెళ్తుందని.. అలాంటి రాష్ట్రాలకు డీలిమిటేషన్లో కేంద్రం ఎలా అన్యాయం చేస్తోందని దక్షిణాది రాష్ట్రాలు మాట్లాడుతున్నాయి.. అసలు దేశ జీడీపీకి, డీలిమిటేషన్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. తెలంగాణ జీడీపీలో ఆదిలాబాద్, ములుగు, ఆసిఫాబాద్ వెనకబడి ఉన్నాయి.. అలా అని ఆ రాష్ట్రాలకు వాటా అక్కర్లేదా.. అని నిలదీశారు. డీలిమిటేషన్ పేరుతో లిక్కర్ దొంగలంతా ఒకే చోట చేరి దక్షిణాది పేరుతో డ్రామాలాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 6 గ్యారంటీలపై ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇంకా 16 లక్షల మంది రైతులకు రుణమాఫీ కానేలేదు.. ఇప్పటికే రుణమాఫీ పూర్తయ్యిందని మంత్రి ప్రకటించడం సిగ్గు చేటని విమర్శించారు. టీచర్లారా.. మీ భవిష్యత్ కోసం తపస్‌లో చేరండని.. తపస్ పక్షాన ఉద్యమాలను ఉద్ధృతం చేయండని పిలుపునిచ్చారు. మీ ఉద్యోగాలు పోతే.. బీజేపీ టిక్కెట్లిచ్చి గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు.

## కరీంనగర్ లో కేటీఆర్ కాన్వాయ్ లో అపశృతి

- కరీంనగర్ పర్యటనలో ఉన్న కేటీఆర్
- కానిస్టేబుల్ పద్మజను ఢీకొన్న బీఆర్ఎస్ కార్యకర్త శ్రీకాంత్ బైక్
- పద్మజను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిన పార్టీ శ్రేణులు



హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు కరీంనగర్ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన కాన్వాయ్‌లో అపశృతి చోటుచేసుకుంది. విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ పద్మజను పార్టీ

వివరాలు 2లో..

## ఏప్రిల్ నుంచి రేషన్ కార్డు ఉన్న వాళ్ళకు.. ఆరు కేజీల సన్న బియ్యం



హైదరాబాద్ పెన్ పవర్: సన్న బియ్యం పంపిణీపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. మార్చి 30వ తేదీన హుజుర్ నగర్ పట్టణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమం సీఎం చేతుల మీదుగా జరుగుతుందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. రాష్ట్రంలో ఏప్రిల్ నెల నుంచి రేషన్ కార్డు ఉన్న వాళ్ళకు ఆరు కేజీలు సన్న బియ్యం అందిస్తామని ప్రకటించారు. తెలంగాణ లో 84 శాతం మందికి సన్న బియ్యం అందుతాయని ఆయన వెల్లడించారు. దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల పేదలు తినకుండా అమ్ముకున్నారని చెప్పారు. నీటి, పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉండటం తన

వివరాలు 2లో..

## దక్షిణాది రాష్ట్రాల ప్రత్యేక దేశం డిమాండ్ కచ్చితంగా వస్తుంది



- డీలిమిటేషన్ వల్ల దక్షిణాదికి అన్యాయం జరుగుతుందన్న గంగుల
- దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తే తిరుగుబాటు వస్తుందని వ్యాఖ్య
- బీజేపీపై డీలిమిటేషన్, బీసీ రిజర్వేషన్ల కత్తులు వేలాడుతున్నాయన్న గంగుల

హైదరాబాద్ పెన్ పవర్:డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) అంశం దక్షిణా ది రాష్ట్రాలను కుదిపేస్తోంది. ప్రస్తుత జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజన చేస్తే లోక్ సభలో దక్షిణాది

వివరాలు 2లో..

## నేను కేసీఆర్ అంత మంచోణ్ని కాదు..

# కరీంనగర్ సభలో కేటీఆర్



హైదరాబాద్ పెన్ పవర్:కరీంనగర్ లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సన్నాహక సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను కేసీఆర్ అంత మంచోణ్ని కాదని అన్నారు. ప్రభుత్వం అణిచివేత అమలు చేస్తోందని, తమకు సమయం వస్తుంది.. అప్పుడు అన్ని లెక్కలు తేలుస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఈ ఏడాది మొత్తం రజతోత్సవం చేసుకుందామని.. ఏప్రిల్ 27న ఆవిర్భావ సభకు అందరూ కదిలి రావాలని పిలుపునిచ్చారు కేటీఆర్. కాంగ్రెస్,

వివరాలు 2లో..

## జగన్, కేసీఆర్ పై సోము వీర్రాజు విమర్శలు



- జగన్ మళ్లీ సీఎం అవుతానని కలలు కంటున్నారన్న వీర్రాజు
- వైసీపీకి 20 శాతం ఓట్లు కూడా రాకుండా చూస్తామని వ్యాఖ్య
- కేసీఆర్ రాత్రిపూట నిద్రపోవడం లేదన్న వీర్రాజు

హైదరాబాద్ పెన్ పవర్: వైసీపీ అధినేత జగన్ పై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్ర విమర్శలు గుప్పించారు. మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని జగన్ కలలు కంటున్నారని... వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 20 శాతం ఓట్లు కూడా రాకుండా చూస్తామని చెప్పారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వెళతానని జగన్ చెబుతుండటం విడ్డూరంగా ఉందని అన్నారు. 2014లో జగన్ కు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చినప్పటికీ అసెంబ్లీకి వెళ్లలేదని సోము వీర్రాజు గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతిపక్ష హోదా ఇస్తే సభకు వస్తానని అంటున్నారని... జగన్ ది రెండు నాల్కల ధోరణి అని విమర్శించారు.

వివరాలు 2లో..

## తులం బంగారం అని మోసం చేశారు

- తొలి సంవత్సరంలోనే ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందన్న హరీశ్
- తమ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామకపత్రాలు ఇచ్చారని మండిపాటు
- ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శ

వివరాలు 2లో..

హైదరాబాద్ పెన్ పవర్:తమ ప్రభుత్వం లో తొలి సంవత్సరంలోనే ఉద్యోగాలు ఇ స్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని... ఇప్పటి వరకు చేసిం దేమీ లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. గతంలో తమ బీఆర్ఎస్ ప్రభుత్వంలో



## స్టాలిన్ ప్రస్తుత కథానాయకుడు అయినప్పటికీ... హీరో రేవంత్ రెడ్డే

- డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా జరిగిన సమావేశానికి తెలంగాణ ప్రభుత్వం మద్దతు తెలిపిందన్న కేకే
- ప్రతి రాష్ట్రానికి పార్లమెంట్ లో బలమైన ప్రాతినిధ్యం ఉండాలని వ్యాఖ్య
- అమిత్ షా వంటి వ్యక్తులతో సమస్యలు పరిష్కారం కావన్న కేకే


హైదరాబాద్ పెన్ పవర్:డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తూ చెన్నైలో జరిగిన సమావేశానికి తెలంగాణ ప్రభు త్వం పూర్తి మద్దతును ప్రకటించిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు తెలిపారు. డీలిమిటేషన్ వ్యవహారంలో ప్రస్తుత కథానాయకుడు స్టాలిన్ అయినప్పటికీ... హీరో మాత్రం రేవంత్ రెడ్డేనని అన్నారు. హైదరాబాద్ లో



వివరాలు 2లో..

## నితీశ్ కుమార్ మానసికంగా అన్ ఫిట్

- నితీశ్ కుమార్ మానసిక స్థితిపై ప్రశాంత్ కిశోర్ సందేహాలు
- రాష్ట్ర వ్యవహారాలపై అవగాహన లేదని విమర్శలు
- పాలనపై నియంత్రణ కోల్పోయారని వెల్లడి



హైదరాబాద్ పెన్ పవర్: బీహార్ సీఎం నితీశ్ కుమార్ ఇటీవల ఓ కార్యక్రమంలో జాతీయ గీతాలాపన జరుగుతుండగా, పక్కనున్న వ్యక్తితో పరాచికాలు ఆడడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. జాతీయ గీతాన్ని నితీశ్ కుమార్ అవమానించారంటూ రాజకీయ విమర్శకులు ధ్వజమెత్తారు. ఈ క్రమంలో, మాజీ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్ కూడా విమర్శనాస్త్రాలు సంధించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మానసిక పరిస్థితిపై సందేహాలు వ్యక్తం చేశారు. నితీశ్ కుమార్ మానసికంగా అన్ ఫిట్ గా కనిపిస్తున్నారని, అటు శారీరకంగానూ అలసిపోయి పాలనా నియంత్రణ కోల్పోయారని వివరించారు. "నితీశ్ కుమార్ ఆరోగ్యం గురించి మొదట మాట్లాడింది ఆయన మిత్రపక్ష నేత సుశీల్ కుమార్ మోదీ. అప్పటి నుంచి

వివరాలు 2లో..

## ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం..

# తెలంగాణ స్పీకర్ కు సుప్రీం నోటీసులు



- కాంగ్రెస్ లో చేరిన పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- వారిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు బీఆర్ఎస్ ఫిర్యాదు
- స్పీకర్ స్పందించడంలేదంటూ సుప్రీంకోర్టులో పిటిషన్

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు సుప్రీంకోర్టు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో ఏం చర్యలు తీసుకున్నారో తెలపాలంటూ గతంలోనూ నోటీసులు ఇచ్చింది. ఇందుకు సుప్రీంకోర్టు గడువు కూడా విధించింది. 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. ప్రజలు కారు గుర్తుపై గెలిపించాక పార్టీ మారడం వారి నమ్మకాన్ని వమ్ము చేయడమేనని

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### రెడీ అయిపోవాల్సిందేనా?

మాజీ మంత్రి విడదల రజనీపై ఏసీబీ కేసు నమోదయింది. ఆమెను త్వరలోనే అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని తెలిసింది. ఏసీబీ కేసులో విడదల రజనీతో పాటు మరికొందరిపై కూడా కేసులు నమోదయ్యాయి. విజిలెన్స్ అధికారులను పంపించి బెదిరించి యడ్లపాడులోని స్టోన్ క్రషర్ నుంచి 2.20 కోట్ల రూపాయలు విడదల రజనీ బ్యాచ్ వసూలు చేసిందని ఏసీబీ ఆరోపిస్తుంది. రజనీతో పాటు ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతో పాటు మరికొందరిపైన కూడా కేసులు నమోదు చేశారు. అనేక సెక్షన్లకింద నమోదయిన ఈకేసుల్లో ఏ2 నిందితురాలిగా విడదల రజనీ ఉన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇచ్చిననివేదిక ను ఆధారంగా చేసుకుని కేసు నమోదయింది.

**2.20 కోట్లు తీసుకుని...**

2020లో ఈ ఘటన జరిగిందని అధికారులు చెబుతున్నారు. స్టోన్ క్రషర్ ను క్లోజ్ చేయకుండా ఉండాలంటే తమకు 2.20 కోట్ల రూపాయలు చెల్లించాలని బెదిరించడంతో దాని యజమానులు చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావులు రజనీని కలిసి చర్చించారు. తర్వాత రజనీ అనుచరులకు ఆ డబ్బులు చెల్లించినట్లు ఆధారాలున్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. డబ్బులు ఇవ్వడం ఆలస్యమయిందని భావించి, ఆగ్రహించి రజనీ విజిలెన్స్ అధికారుల చేత స్టోన్ క్రషర్ పై దాడులు కూడా నిర్వహించి దాని యజమానులను భయభ్రాంతులకు గురి చేసినట్లు కూడా ఫిర్యాదు అందింది. ఎవరి అనుమతి లేకుండానే విచారణ చేసిన అప్పటి ఐపీఎస్ అధికారి పల్లె జాషువాను కూడా ఈకేసులో నిందితులుగా చేర్చారు.

**బెదిరించి.. దాడులు చేయించి...**

స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి యాభై కోట్ల రూపాయలు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని, నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్రషర్ ను నిర్వహిస్తున్నారని విజిలెన్స్ అధికారుల బెదిరింపులకు దిగారన్నఆరోపణలున్నాయి. దీంతో భయపడిన స్టోన్ క్రషర్ యజమానులు రజనీని కలిసి తమకు జరిమానా పడకుండా సాయంచేయాలని కోరగా, అందుకు ప్రతిగా 2.20 కోట్ల రూపాయలు తీసుకున్నారన్న ఆరోపణలపై ఇప్పుడు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఎఫ్ఐఆర్ లో కూడా విడదల రజనీ ప్రమేయం ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతో విడదల రజనీ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లే కనపడుతుంది. పోసాని బెయిల్ పై బయటకు రావడంతో తర్వాత ఇక జైలుకు వెళ్లేది విడదల రజనీ అంటూ సోషల్ మీడియాలో పోస్టింగ్ లు కనపడుతున్నాయి.

## నేను కేసీఆర్ అంత మంచోణ్ని కాదు..

# కరీంనగర్ సభలో కేటీఆర్

- మొదటి పేజీ తరువాయి

బీజేపీ దొందూ దొందే అని అన్నారు బీజేపీ 1992లోనే ఒక్క ఓటు, రెండు రాష్ట్రాల పేరిట మోసం చేసిందని అన్నారు. దక్షిణ భారతానికి నష్టం వాటిల్లబోతోందని తమిళనాడు సదస్సు నిర్వహించిందని, కుటుంబ నియంత్రణ పాటించినందుకు దక్షిణాదిని బీజేపీ పాలకులు చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు. ఎక్కడెక్కడైతే జనాభా తగ్గిందో అక్కడ సీట్లు తగ్గిస్తామంటోందని అన్నారు. బీజేపీ నాయకులు అయోధ్య తలంబ్రాల పేరిట ప్రజలకు సెంటిమెంట్ పూశారని, అవి అయోధ్య వి కావని అన్నారు. బండి సంజయ్ ని ఏదడిగినా శివం, శవం ముచ్చట తప్ప వేరే లేదని.. బడి కట్టినా, గుడి కట్టినా బీఆర్ఎస్ నాయకులే కట్టారని తెలిపారు. బీఆర్ఎస్ మీద ద్వేషం, అసూయ అంశాలను ప్రయోగించి దుష్ప్రచారం చేశారని.. బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరం అని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు.

## దక్షిణాది రాష్ట్రాల ప్రత్యేక దేశం డిమాండ్ కచ్చితంగా వస్తుంది

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గిపోతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో దక్షిణాదికి చెందిన రాష్ట్రాలు డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తున్నాయి. తాజాగా ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తే... దక్షిణాది ప్రత్యేక దేశం కావాలనే డిమాండ్ కచ్చితంగా వస్తుందని అన్నారు. దక్షిణాదిన తిరుగుబాటు వస్తుందని చెప్పారు. బీజేపీపై డీలిమిటేషన్, బీసీ రిజర్వేషన్ల కత్తులు వేలాడుతున్నాయని... వాటిని సమర్థవంతంగా చేయకపోతే బీజేపీకి ఇబ్బందులు తప్పవని అన్నారు.

# తులం బంగారం అని మోసం చేశారు

- మొదటి పేజీ తరువాయి

ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామకపత్రాలు ఇచ్చి... తామే ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకున్నారని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో ఈరోజు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.
తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ, రైతు భరోసా, తులం బంగారం అంటూ ప్రజలను మభ్యపెట్టారని... అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేశారని విమర్శించారు. చిన్న ఉద్యోగాలు చేస్తున్నవారిని చులకనగా చూడొద్దని... టాటా, బిర్లా వంటి పెద్ద బిలియనీర్లు చిన్నచిన్న ఉద్యోగాలతోనే వారి జీవితాలను ప్రారంభించారని చెప్పారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని అందరూ గొప్ప స్థితికి ఎదగాలని సూచించారు. సిద్దిపేటలోని కేసీఆర్ నగర్ కు చెందిన సల్మా నేహా అనే మహిళ నాలుగు ఉద్యోగాలు సాధించిందని ప్రశంసించారు.

## ఏప్రిల్ నుంచి రేషన్ కార్డు ఉన్న వాళ్ళకు..

# ఆరు కేజీల సన్న బియ్యం

- మొదటి పేజీ తరువాయి

అదృష్టంగా భావిస్తున్నానని ఉత్తమ్ తెలిపారు. కృష్ణా జలాల్లో కొంచెం నీటి కొరత ఉండటం వాస్తవమేనని, శ్రీశైలం నుంచి కరెంట్ తయారుకు నీటిని విడుదల చేసి వాటిని సాగర్ ప్రాజెక్ట్?లోకి విడుదల చేస్తామని ప్రకటించారు. దీని వల్ల కొంత నీటి కొరత తగ్గుతుం దని, ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న ప్రాజెక్టులు అన్నీ పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద ఒక్క ఎకరం ఎండినా రాష్ట్ర సర్కార్‌దే బాధ్యత అని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
స్పష్టం చేశారు. బోర్ల కింద పంటలు ఎండితే మాత్రం ప్రభుత్వానికి సంబంధం లేదని చెప్పారు. ఈ ఎండా కాలంలో వరి ఎంత వేయాలో రైతులకు తెలుసని చెప్పారు. ప్రాజెక్టుల కింద వరి పంటలకు సాగు నీరు అందేలా చూసేందుకు వారానికోసారి సమీక్ష చేస్తున్నామని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం..

# తెలంగాణ స్పీకర్ కు సుప్రీం నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ విమర్శించింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ స్పీకర్ ను ఆదేశించాలని కోరింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం, అసెంబ్లీ కార్యదర్శి, 10 మంది ఎమ్మెల్యేలు, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22లోగా స్పందించాలని ఆదేశిస్తూ విచారణను 25వ తేదీకి వాయిదా వేసింది. అయితే, గడువు ముగిసినా తెలంగాణ స్పీకర్ స్పందించకపోవడంతో సుప్రీంకోర్టు తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసింది.

# నితీశ్ కుమార్ మానసికంగా అన్ ఫిట్

- మొదటి పేజీ తరువాయి

చాలా మంది బీహార్ మంత్రులు ఆయన ఆరోగ్యం గురించి మాట్లాడారు. నేను జనవరి వరకు దీనిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కానీ బీపీఎస్సీ నిరసనల సమయంలో నితీశ్ కుమార్ మానసిక స్థితి క్షీణించిందని, రాష్ట్రంలో ఏం జరుగుతుందో ఆయనకు తెలియదని నేను గ్రహించాను" అని ప్రశాంత్ కిశోర్ వివరించారు. జాతీయ గీతం ఆలపిస్తుండగా నితీశ్ కుమార్ తన ప్రధాన కార్యదర్శితో మాట్లాడుతున్న వీడియో వైరల్ కావడంతో ఈ విమర్శలు ఊపందుకున్నాయి. జాతీయ గీతాన్ని అవమానించారంటూ ప్రతిపక్ష నేతలు నితీశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నితీశ్ కుమార్ తన మంత్రి మండలిలోని మంత్రుల పేర్లను చెప్పలేరని, ఆయన మానసికంగా దృఢంగా లేరని ప్రశాంత్ కిశోర్ అన్నారు. "నితీశ్ కుమార్ రాజీనామా చేయాలి. ప్రధాని, హోంమంత్రికి నితీశ్ కుమార్ మానసికంగా సరిగా లేరన్న విషయం తెలియకపోవచ్చు. నితీశ్ పరిస్థితిని వారికి తెలియజెప్పాల్సిన బాధ్యత బీజేపీ వహించాలి" అని ఆయన అన్నారు. నితీశ్ కుమార్ నాయకత్వంపై ప్రశాంత్ కిశోర్ గత కొన్ని వారాలుగా గళం విప్పుతున్నారు. రాబోయే ఎన్నికల్లో జేడీ(యూ)ని ఓడించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. నితీశ్ కుమార్‌ను అడ్డుపెట్టుకుని బీజేపీ అధికారాన్ని అనుభవిస్తోందని, ప్రభుత్వ పదవీకాలం ముగిసేలోపు ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసేందుకే మంత్రివర్గ విస్తరణ జరిగిందని ఆయన ఆరోపించారు. అటు, నితీశ్ కుమార్ ప్రవర్తనను ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ ఖండించారు. "జాతీయ గీతాన్ని అవమానించడాన్ని భారతదేశం సహించదు" అని అన్నారు. నితీశ్ కుమార్ నాయకత్వం క్షీణిస్తోందని చెప్పడానికి ఇంతకంటే ఎక్కువ రుజువులు అవసరం లేదని ఆయన ప్రశ్నించారు.
కాగా, నితీశ్ కుమార్ ఆరోగ్యంగానే ఉన్నారని ఆయన కుమారుడు నిశాంత్, జేడీ(యూ) నేతలు కొట్టిపారేశారు. నితీశ్ కుమార్ నూటికి నూరు శాతం ఆరోగ్యంగా ఉన్నారని, మరోసారి ముఖ్యమంత్రిగా పనిచేయగలరని నిశాంత్ పేర్కొన్నారు.

# చిక్కుల్లో టాలీవుడ్ స్టార్ హీరోలు!

- మొదటి పేజీ తరువాయి

యాప్స్ కు ప్రచారం చేశారంటూ హైదరాబాద్ పోలీసులకు ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదు అందింది.
రామారావు అనే వ్యక్తి ఈ ఫిర్యాదు చేశారు. ఫన్88 అనే బెట్టింగ్ యాప్ కు బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ ప్రచారం చేశారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పెద్ద హీరోలు ప్రమోటింగ్ చేయడం వల్ల చాలామంది ఈ బెట్టింగ్ యాప్ లో డబ్బులు పెట్టి పెద్ద ఎత్తున నష్టపోయారని రామారావు వివరించారు.
బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్, ప్రణీతలపై ఇప్పటికే కేసులు నమోదవడం తెలిసిందే. పలువురు యాంకర్లు, యూట్యూబర్లు కూడా కేసులు ఎదుర్కొంటున్నారు.

## జగన్, కేసీఆర్ పై సోము వీర్రాజు విమర్శలు

- మొదటి పేజీ తరువాయి

వైసీపీని ఖాళీ చేయించడమే కూటమి లక్ష్యమని చెప్పారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కూడా వీర్రాజు విమర్శలు గుప్పించారు. కేసీఆర్ తన కుమార్తె కవిత, కుమారుడు కేటీఆర్, అల్లుడు హరీశ్ రావు గురించి ఆలోచిస్తున్నారని... ఆయన రాత్రిపూట నిద్రపోవడం లేదని అన్నారు. తెలంగాణ ప్రజలకు కల్లిబొల్లి మాటలు చెప్పి పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించారని విమర్శించారు.

## కరీంనగర్ లో కేటీఆర్ కాన్వాయ్ లో అపశృతి

- మొదటి పేజీ తరువాయి

కార్యకర్త శ్రీకాంత్ బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె కాలు విరిగింది. వెంటనే పార్టీ శ్రేణులు ఆమెను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేటీఆర్ ఆరా తీశారు. పద్మజకు వెంటనే మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు.

## స్టాలిన్ ప్రస్తుత కథానాయకుడు అయినప్పటికీ... హీరో రేవంత్ రెడ్డే

- మొదటి పేజీ తరువాయి

సభ పెడతామని చెప్పడం దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి కీలక పరిణామమని చెప్పారు. ఈ సభ రాజకీయ అజెండాను మలుపు తిప్పే అవకాశం ఉందని అన్నారు. డీలిమిటేషన్ అనేది కేవలం పార్లమెంట్ సీట్ల పెంపు గురించి మాత్రమే ఉండకూడదని అన్నారు. జనాభా గణన జరిగిన తర్వాత ప్రతిసారి ఇదే వివాదం తెరపైకి వస్తుందని చెప్పారు. పార్లమెంట్ లో ప్రతి రాష్ట్రానికి బలమైన ప్రాతినిధ్యం ఉండాలని అన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫెడరలిజాన్ని పూర్తిగా మర్చిపోయారని విమర్శించారు. స్టేట్ లిస్ట్ ను తగ్గించి, సెంట్రల్ లిస్ట్ ను పెద్దది చేశారని మండిపడ్డారు. దీని ఫలితంగా రాష్ట్రాల హక్కులు తగ్గిపోతున్నాయని చెప్పారు. జమ్మూకశ్మీర్, అసోం వంటి ప్రాంతాల్లో సీట్లను పెంచే ప్రయత్నం చేస్తున్నారని... దక్షిణాదికి అన్యాయం జరిగేలా అడుగులు వేస్తున్నారని కేకే మండిపడ్డారు. అమిత్ షా వంటి వ్యక్తుల మైండ్ సెట్ తో సమస్యలు పరిష్కారం కావని చెప్పారు.

## అమృత్ సర్ లో స్వర్ణ దేవాలయాన్ని సందర్శించిన నారా లోకేశ్, బ్రాహ్మణి దంపతులు

పెన్ పవర్ డెస్క్:ఏపీ మంత్రి నారా లోకేశ్ నేడు కుటుంబ సమేతంగా పంజాబ్ లో పర్యటించారు. అమృత్ సర్ లో ఉన్న సిక్కుల సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం స్వర్ణ దేవాలయాన్ని సందర్శించారు. స్వర్ణ దేవాలయంలో లోకేశ్ దంపతులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ... అందరికీ సుఖశాంతులు కలగాలని ప్రార్థించినట్టు తెలిపారు. కాగా, స్వర్ణ దేవాలయ సందర్శన సందర్భంగా లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్ సిక్కు మతాచారాల ప్రచారం తలకు పవిత్రమైన వస్త్రాన్ని కట్టుకుని ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## ప్రముఖ గాంధేయవాది పసల కృష్ణభారతి మృతి పట్ల సీఎం చంద్రబాబు స్పందన

**ఈ తెల్లవారుజామున కన్నుమూసిన పసల కృష్ణభారతి**

**హైదరాబాదులోని స్వగృహంలో తుదిశ్వాస విడిచిన వైనం**

**ఎంతో బాధపడ్డానని తెలిపిన సీఎం చంద్రబాబు**

ప్రముఖ గాంధేయవాది పసల కృష్ణభారతి ఈ తెల్లవారుజామున కన్నుమూశారు. ఆమె వయసు 92 సంవత్సరాలు. ఆమె మృతిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబానికి చెందిన పసల కృష్ణభారతి హైదరాబాదులోని స్వగృహంలో తుదిశ్వాస విడిచారని తెలిసి ఎంతో బాధపడ్డానని వెల్లడించారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పసల కృష్ణమూర్తి-అంజలక్ష్మి దంపతుల కుమార్తె అయిన కృష్ణభారతి జీవితాంతం గాంధేయవాదిగా ఉన్నారని, గాంధీజీ బోధించిన విలువలు పాటించారని చంద్రబాబు పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల్లో విద్యావ్యాప్తికి కృషి చేశారని... విద్యాసంస్థలు, గోశాలలకు విరాళాలు సమకూర్చారని వివరించారు. అలాంటి మహనీయురాలు మన మధ్య లేకుండా పోవడం తీరని లోటు అని చంద్రబాబు పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

# పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి వారి కలను సాకారం చేస్తాం.

**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్:** శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలం లో ప్రతి పేద కుటుంబం సొంతింటి కల నెరవేరడానికి ప్రతి ఒక్క బహు పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి వారి కలను సాకారం చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

శనివారం భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో అసంపూర్తిగా 117 ఉన్న ఇండ్లను ఏడు కోట్ల 36 లక్షల 50 వేల రూపాయలతో పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయకతో కలిసి ప్రారంభించి, లబ్ధిదారులకు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లబ్ధిదారులకు అందించిన ఇండ్లకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించి అందించడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద కుటుంబాలను గుర్తించి 2004 నుండి 2014 వరకు 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుందని, గత పది సంవత్సరాల కాలంలో ఇల్లు కట్టించిన అసంపూర్తిగా వదిలివేయడంతో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నెరవేర్చడానికి 1, 56 వేల ఇండ్లు అసంపూర్తిగా ఉండడంతో 96, ఇండ్లను పూర్తి చేసి అందించడం జరిగిందని, ఇంకా కొన్ని ఇండ్లు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయించి పూర్తిస్థాయిలో నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తామని, ప్రతి పేద వాళ్లకు న్యాయం చేయడానికి మా ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు. ప్రతి నియోజకవర్గాని కి 3,5000 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టడానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని, అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి 387 కోట్ల రూపాయలు శాంక్షన్ చేశారని, ఉగాది లోపు ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. మిగిలిన నాలుగు సంవత్సరాల కాలంలో ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి 20 లక్షల ఇండ్లు లక్ష్యంగా పెట్టుకున్నామని, దశలవారీగా అందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో ప్రతి నిరుపేద గిరిజన కుటుంబాని కి తప్పని సరిగా పక్కా ఇండ్లు నిర్మించి ఇస్తామని, శ్రీ సీతారామ చంద్రుడు ఆశీస్సులతో తప్పనిసరిగా ఈ నియోజకవర్గానికి అభివృద్ధి దిశగా తీసుకుపోతామని అన్నారు.

# గిరిజన మ్యూజియంను సందర్శించిన మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్:** అంతరించిపోతున్న ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు ఖండంతరాలకు తెలిసే విధంగా ఐటిడిఏ ప్రాంగణం లోని గిరిజన మ్యూజియంను పర్యాటకులకు కనువిందు కలిగేలా ముస్తాబు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

శనివారం ఐటీడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ను ఆయన సందర్శించి మ్యూజియం లో చిత్రీకరించిన గిరిజనులకు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలను మ్యూజియం బయట ఉన్న పాతకాలపు ఇండ్లను సెల్ఫీ పాయింటును మరియు పాతకాలపు ఆభరణాలను కల్చర్ కు సంబంధించిన ప్రతి వస్తువును ఆయన తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన మ్యూజియంను సందర్శించగానే నా చిన్ననాటి రోజులు గుర్తుకు వస్తున్నాయని, పాతకాలపు ఆదివాసి గిరిజనులకు సంబంధించిన కట్టుబొట్టు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కళ్లకు కట్టినట్లు ప్రతీది పెయింటింగ్ రూపంలో చిత్రీకరణ రూపంలో సహజంగా అమర్చడం చాలా బాగుందని, మ్యూజియంలోని అన్ని పెయింటింగ్ చిత్రాలు సహజంగా ఉన్నట్లు చిత్రీకరించడం పాత తరం గిరిజనుల సంస్కృతికి అద్దం పట్టినట్లు ఉందని, నేటితరం గిరిజన యువతి యువకులు గిరిజనులకు సంబంధించిన ఆచార వ్యవహారాలు అంతరించి పోకుండా అవగాహన కల్పించుకొని ఆచరించేలా మ్యూజియంలో సర్వసుందరంగా తీర్చిదిద్దారని, చిన్నారులకు ఆటవిడుపుగా క్రీడా ప్రాంగణం యువకులకు బాక్స్ క్రికెట్, సరదాగా బోటింగ్ చేయడానికి చెరువును నిర్మించడం కూడా మ్యూజియానికి అందం చేకూరిందని, ఇంత అందంగా మ్యూజియంలో ముస్తాబు చేసిన అధికారులను అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. తప్పనిసరిగా శ్రీరామనవమి తెలంగాణ ముఖ్యమంత్రి వర్యుల చేత ప్రారంభించడానికి ప్రయత్నాలు చేస్తామని అన్నారు.

అనంతరం మ్యూజియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్లు ఆయన సెల్ఫీ ఫోటో దిగారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, సీఈవో నాగలక్ష్మి, డి ఆర్ డి ఓ విద్యాచందన, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు ఐటీడీఏ యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మోజి గూడెం గ్రామాన్ని అభివృద్ధి చేయడమే మా కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- గ్రామ మాజీ ఉపసర్పంచ్ బత్తుల శ్రీహరి



**చౌటుప్పల్ మండల పెన్ పవర్:** చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 6,50,000 వేల నిధులతో మంజూరైన సీసీ రోడ్లకు ఆదివారం గ్రామ కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ బత్తుల శ్రీహరి మాట్లాడుతూ ధర్మోజి గూడెం గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు. ఆరు నెలల క్రితం 50 లక్షల నిధులతో ధర్మాజీగూడెంలో ప్రతి గల్లీలో సిసి రోడ్లు వేసిన ఘనత మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వందే అని అన్నారు. వేసవికాలం సందర్భంగా మన గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించేందుకు రాజగోపాల్ రెడ్డి సహకారంతో వచ్చే రెండు మూడు రోజుల్లో బోరు వేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, మాజీ ఉపసర్పంచ్లు కొంతం బుచ్చిరెడ్డి, కొంతం రామకృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్, మాజీ వార్డు సభ్యురాలు ఊదరి జయమ్మ, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, గ్రామ కోశాధికారి బద్రి పోచయ్య, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు డాకోజి సతీష్, బ్లాక్ కాంగ్రెస్ బాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊదరి పెంటయ్య, ఊదరి ఇస్తారి, బద్రి రామలింగం, ఊదరి లింగయ్య, చెన్నోజు విజయాచారి, ఊదరి నరసింహ, దాసరి శ్రీకాంత్, ఊదరి కృష్ణమూర్తి, దాసరి శివ, ఊదరి వేణు, దాసరి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి తో బానోతు విజయలక్ష్మి భేటీ

**పెన్ పవర్:** రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి గారిని రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బానోతు విజయలక్ష్మి ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు జిల్లా రాజకీయ పరిస్థితుల పై చర్చించారు. బిజెపి మహిళలకు మంచి అవకాశాలు కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.



# గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు.

**కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం కార్యదర్శి కేసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి.**



**వలిగొండ మండలం పెన్ పవర్:** .యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ విజ్ఞాపన మేరకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు వేములకొండ గ్రామంలోని పాత ఊర్లో సిసి రోడ్లు మరమతులకు నిధులు కేటాయించిన సందర్భంగా ఎమ్మెల్యేకి గ్రామ శాఖ ఆధ్వర్యంలో,జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి కే సి రెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో.

ఎమ్మెల్యే చిత్రపటానికి, పాలాభిషేకం చేయడం జరిగింది.

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కే సి రెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వేములకొండ గ్రామంలోని పాత ఊర్లో ఉన్న కాలనీ సమస్యలను పట్టించుకోలేదని, సీసీ రోడ్లు కూడా వేయలేదనిభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో సిసి రోడ్లు నిధులు తేవడం జరిగిందని, ఎమ్మెల్యే సహకారంతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకున్నామని, గ్రామంలోకి బస్సు రావడం జరుగుతుందని అదే బస్సు పాత గ్రామపంచాయతీ వరకు వెళ్లి తిరిగి వచ్చే విధంగా ఆర్టీసీ డిపో మేనేజర్ ఏర్పాటు చేయాలని, ఎమ్మెల్యే ద్వారా మా గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని, ప్రత్యక్ష నాయకుల మాటలు మేము పట్టించుకోమని, గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని, గ్రామ శాఖ లక్ష్యమని మీడియాతో కేసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి %యి% మాట్లాడినారు,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి గ్రామ శాఖ సమక్షంలో పాలాభిషేకం.

- గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు.
- కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం కార్యదర్శి కేసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి.



**వలిగొండ మండలం పెన్ పవర్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ విజ్ఞాపన మేరకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు వేములకొండ గ్రామంలోని పాత ఊర్లో సిసి రోడ్లు మరమతులకు నిధులు కేటాయించిన సందర్భంగా ఎమ్మెల్యేకి గ్రామ శాఖ ఆధ్వర్యంలో,జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి కే సి రెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో.

ఎమ్మెల్యే చిత్రపటానికి, పాలాభిషేకం చేయడం జరిగింది.

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కే సి రెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వేములకొండ గ్రామంలోని పాత ఊర్లో ఉన్న కాలనీ సమస్యలను పట్టించుకోలేదని, సీసీ రోడ్లు కూడా వేయలేదనిభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో సిసి రోడ్లు నిధులు తేవడం జరిగిందని, ఎమ్మెల్యే సహకారంతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకున్నామని, గ్రామంలోకి బస్సు రావడం జరుగుతుందని అదే బస్సు పాత గ్రామపంచాయతీ వరకు వెళ్లి తిరిగి వచ్చే విధంగా ఆర్టీసీ డిపో మేనేజర్ ఏర్పాటు చేయాలని, ఎమ్మెల్యే ద్వారా మా గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని, ప్రత్యక్ష నాయకుల మాటలు మేము పట్టించుకోమని, గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని, గ్రామ శాఖ లక్ష్యమని మీడియాతో కేసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి %యి% మాట్లాడినారు,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94 వ వర్థంతి సందర్భంగా కాగడ ల ప్రదర్శన

**ఇల్లందు నియోజకవర్గ పెన్ పవర్:** బ్రిటిష్ సామ్రాజ్యవాదానికీ వ్యతిరేకంగా, పరాయి పాలన ను ఎదిరిస్తూ నవయవ్వన ప్రాయం లో దేశ స్వాతంత్ర్యం, సమానత్వం కై ఉరికంబమెక్కిన కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్, 94 వ వర్థంతి సందర్భంగా ఆదివారం టేకులపల్లి మండల కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ మండల కమిటీ ఆధ్వర్యంలో కాగడా ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొడెం రవి అధ్యక్షతన జరిగిన సభలో ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ మాట్లాడుతూ దేశంలో భగత్ సింగ్ స్ఫూర్తి తో నేటి విద్యార్థి, యువతరం పోరాడాల్సిన కర్తవ్యం మరింత పెరుగుతూ వస్తుంది అని అన్నారు ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదం రోజు రోజుకు బుసలు కొడుతూ విషం చిమ్ముతున్నది. అమెరికా నూతన అధ్యక్షుడు ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అమెరికాలో ఉన్న విదేశీ యువతీ, యువకులను నిర్దాక్షిణ్యంగా సంకెళ్లు వేసి వారి దేశాలకు గెంటి వేస్తున్నారు. ఇంతటి ట్రంప్ దురహంకారాన్ని ప్రశ్నించాల్సిన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ కనీసం మాట్లాడకపోవడం దుర్మార్గం. భారతదేశంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాద విధానాలతో ప్రజలను విచ్ఛిన్నం చేస్తూ ఫాసిస్టు రాజ్యాంగ మార్చడానికి పూనుకుంటుంది. ఇప్పటికైనా యువత పెడదారులు పడకుండా. మన దేశ భవిష్యత్తును కాపాడుకునే బాధ్యత యువతరం తీసుకోవాలి. అందు కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో యువత చైతన్యంతో ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు కొడేం రవి , తోటకూరి సతీష్, భూక్య లక్ష్మణ్, హతీరామ్, కొడేం రామారావు, పూనేం ప్రశాంత్, మనోజ్, న్యూడేమొక్రసి మండల నాయకులు కల్తి వెంకటేశ్వర్లు, భూక్య హర్షు,రామచందర్, భూక్య నర్సింగ్, ధర్మపురి రవి , బాలు, వెంకట్రావు, బాలు, వెంకన్న,శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# పలు సమస్యలపై వీరనారీమణు ఫిర్యాదు

**ఖమ్మం : పెన్ పవర్:** జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరానికి సమీపంలోని రఘునాథ పాలెం మండలం పరిధిలోని పువ్వాడ ఉదయ నగర్ కు సంబంధించిన పలు సమస్యలపై ఆదివారం కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ కు వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తూ , వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి మాట్లాడుతూ పువ్వాడ ఉదయ నగర్ మాజీ సర్పంచ్ కాంపాటీ లలిత , టిఆర్ఎస్ నాయకుడు ఆమె భర్త రవి లు ఇళ్ల స్థలాలను అమ్ముకున్న వైనం , అసైన్డ్ భూముల ను సైతం ఆక్రమించుకొని వెంచర్లు చేసిన బాగోతంపై సమగ్ర విచారణ చేసి , శిక్షించాలని కోరారు. ఇదే సమయంలో పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసిన అంశంపై కూడా దర్యాప్తు చేయాలన్నారు. మాజీ సర్పంచ్ లలిత సోదరుడు నరసింహారావు లక్ష్మి అనే వివాహితను ప్రేమ పేరుతో లోబడుర్చుకోని, శారీరిక అవసరాలను తీర్చుకొని , పైగా ఆమెనుండి చే బదుల పేరుతో లక్ష రూపాయలు, బంగారం సైతం తీసుకున్న విషయంపై కూడా ఫిర్యాదు చేశమన్నారు. వారి నుండి లక్ష్మి కు ప్రాణహాని ఉందని , దీనిపై ఇచ్చిన ఫిర్యాదును వాపసు తీసుకోవాలని బాధితురాలును బెదిరిస్తున్నారని తెలిపారు . బాధితురాలు లక్ష్మి కు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట సమితి సభ్యులు విజయ, జ్యోతి, చందు, ప్రమీల , లలిత బాధితురాలు లక్ష్మి పాల్గొన్నారు.



# దేశ ఉజ్వల భవిష్యత్తు కు జై బాపు,జై భీం, జై సంవిధాన్

- రాజ్యాంగ రక్షణే ప్రధాన లక్ష్యం
- జై బాపు, జై భీం, జై సంవిధాన్ సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం: పెన్ పవర్:**మనదేశ ఉజ్వల భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఖమ్మం, పాలేరు నియోజక వర్గాల జై బాపు, జై భీం, జై సంవిధాన్ ఇంచార్జి రాష్ట్ర రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీ మల్ రెడ్డి రాంరెడ్డి,మధిర, వైరా నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ నేతలకు సూచించారు. ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం, జిల్లా స్థాయి సమీక్షా,సమావేశం నిర్వహించ నైనది, ఈ సమావేశంలో ఏఐసీసీ,టిపిసిసి, జిల్లా అనుబంధ సంఘాల అద్యక్షులు, సిటి,బ్లాక్ మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా
ఖమ్మం, పాలేరు నియోజక వర్గాల జై బాపు, జై భీం, జై సంవిధాన్ ఇంచార్జి రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీ మాల్ రెడ్డి రాంరెడ్డి తో పాటు వైరా, మధిర నియోజక వర్గాల ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్, వైరా,సత్తుపల్లి ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమాయి, మాజీ ఎమ్మెల్సీ లు ,బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వర రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశం నేడు విపత్కర పరిస్థితి ఎదుర్కొంటుందని పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ మోడీ మార్క్ పాలన సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలించాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నారని మండిపడ్డారు. దేశ ప్రజలకు సమాన హక్కులు, సమాన స్వేచ్ఛ, సమన్యాయం కల్పిస్తూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూ నేటి బిజెపి ప్రభుత్వ తీరు తీవ్ర అక్షేపనీయంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను హరిస్తూ కట్టుబొట్టు, తిండి, పూజపై ఆంక్షలు విదిస్తూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉందని స్పష్టం చేశారు. మనకు అహింస, శాంతి, సిద్ధాంతాలను అలవరించిన మహాత్ముని స్మరించుకుంటూ, రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అని అందుకే జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని ,బిజెపి తీరును పెద్దయెత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మాకంగా తీసుకొని ,ప్రతిగడపకు వెళ్లాలని దిశా నిర్దేశం చేసినారు.
ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అద్యక్షులు మహ్మద్ జావేద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, టి పి సి సి అధికార ప్రతినిది కొరివి వెంకటరత్నం,జిల్లా అనుబంధ సంఘాల అద్యక్షులు దొబ్బల సౌజన్య,సయ్యద్ గౌస్, యడ్లపల్లి సంతోష్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, పి సి సి సభ్యులు ప్రతాప్ రెడ్డి, వడ్డే నారాయణరావు, బ్లాక్ ,మండల,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు దిరిసాల చిన్న వేంకటేశ్వరరావు,యర్రం బాల గంగాధర్ తిలక్,కందుల వీరబాబు, కళ్లెం వెంకటరెడ్డి, మట్టే గురవయ్య,కొమ్మినేని రమేష్, గాలి దుర్గారావు,సూరంశెట్టి కిషోర్,వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, శీలం వెంకటనర్సిరెడ్డి, స్వర్ణ నరేందర్,మాలోత్ మంగిలాల్ నాయక్, తలారి చంద్రప్రకాష్ , కాసర చంద్రశేఖర్ రెడ్డి,కాపా సుధాకర్, ఎదునూరి సీతారాములు,గాదే చెన్నారావు, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బండి మాధవరావు ,మధిర అగ్రికల్చర్ మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు.

- వేములకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెల్పుల వెంకటేశం.



**వలిగొండ మండలం పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ విజ్ఞాపన మేరకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేములకొండ గ్రామంలోని పాత ఊర్లో సిసి రోడ్లు మరమతులకు నిధులు కేటాయించిన సందర్భంగా ఎమ్మెల్యేకి గ్రామ శాఖ ఆధ్వర్యంలో,జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి కే సి రెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో.
ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.
మీడియాతో మాట్లాడుతూ, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వేములకొండ గ్రామంలోని పాత ఊర్లో ఉన్న కాలనీ సమస్యలను పట్టించుకోలేదని, సీసీ రోడ్లు కూడా వేయలేదని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో సిసి రోడ్లు నిధులు తేవడం జరిగిందని, ఎమ్మెల్యే సహకారంతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకున్నామని, గ్రామంలోకి బస్సు రావడం జరుగుతుందని అదే బస్సు పాత గ్రామపంచాయతీ వరకు వెళ్లి తిరిగి వచ్చే విధంగా ఆర్టీసీ డిపో మేనేజర్ ఏర్పాటు చేయాలని, ఎమ్మెల్యే ద్వారా మా గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని, ప్రత్యక్ష నాయకుల మాటలు మేము పట్టించుకోమని, గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని, గ్రామ శాఖ లక్ష్యమని మీడియాతో గ్రామ శాఖ అధ్యక్షులు వెల్పుల వెంకటేశం మాట్లాడినారు,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాచలం డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన మంత్రి పొంగులేటి.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్:**భద్రాచలంలో ఎక్కడపడితే అక్కడ చెత్త పడ వేయకుండా డంపింగ్ యార్డ్ లోనే వేసే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించి వాటి ద్వారా ఇటికలు తయారు చేయడం వలన గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

శనివారం మానుభూతుల చెరువు దగ్గర కోటి 40 లక్షల రూపాయల తో కొత్తగా నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డ్ ను మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. డంపింగ్ యార్డ్ లోని చెత్త సేకరణకు సంబంధించిన పరికరాలు, చెత్తను గ్రైండింగ్ చేసే మిషన్ ను ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ శ్రీ సీతారామ చంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి ఇతర రాష్ట్రాల నుండే కాక వివిధ జిల్లాల నుండి ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని అటువంటి దేవస్థానం ఉన్న మన భద్రాచలం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారుల పై ఉందని అన్నారు. ప్రతిరోజు గ్రామ పంచాయతీ అధికారులు ఉదయం, సాయంత్రం తప్పని సరిగా వార్డుల్లో తిరిగి చెత్తని ఏ విధంగా సేకరిస్తున్నది అధికారులు పరిశీలిస్తూ ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చెత్త అత్యధిక శాతం పేరుకుపోయే అవకాశం ఉండి దోమలు ప్రబలి భక్తులకు మరియు ప్రజలకు అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున, చెత్త తో పాటు వార్డులలోని డ్రైనేజీలలోని పుడికను కూడా తొలగిస్తూ ఉండాలని, డంపింగ్ యార్డ్ కు తరలించిన పొడి చెత్త ప్రతిరోజు రీసైకిలింగ్ చేయాలని, గ్రామ పంచాయతీ పరిధిలో తడి చెత్త పొడి చెత్త సేకరణ విషయంలో సిబ్బంది అలసత్వం వహించకుండా ప్రతిరోజు సేకరించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, శ్రీరామనవమి దగ్గర పడుతున్నందున గ్రామ పంచాయతీకి సంబంధించిన మిగిలి పోయిన పనులు ఏమైనా ఉంటే పూర్తి చేయాలని, శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం కు వచ్చే భక్తులకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెత్త సేకరణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.

# మూడు రోజుల్లో మాడవీధుల కు సంబంధించి స్థల సేకరణ ప్రక్రియ పూర్తి చేస్తాం..

- శ్రీరామనవమి రోజున ముఖ్యమంత్రి చేతుల మీదుగా మాడవీధుల పనుల విస్తరణ పనులకు ప్రారంభోత్సవం.
- భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.
- శ్రీ రామనవమి ఏర్పాట్లపై సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్:** ఏప్రిల్ 6 మరియు 7 తేదీలలో జరుగు శ్రీరామనవమి మరియు మహా పట్టాభిషేకానికి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో శ్రీరామనవమి మరియు పట్టాభిషేకం ఏర్పాట్ల పై మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీరామనవమి ఏర్పాట్లకు వివిధ శాఖల ద్వారా చేపడుతున్న పనులు మరియు తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి శ్రీరామనవమికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎండ వేడి అధికంగా ఉన్నందువలన భక్తులకు శ్రీరామనవమి పందిరిలో పాటు గుడి పరిసర ప్రాంతాలు చుట్టూ త్రాగునీటి ఏర్పాటు మరియు మజ్జిగ ప్యాకెట్లు భక్తులు కు అందించాలని ఆదేశించారు. నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. వైద్య శాఖ సిబ్బంది అవసరమైన మందులు మరియు అంబులెన్స్ ల ను సిద్ధంగా ఉంచాలని అవసరమైతే వేరే జిల్లాల నుండి అదనంగా సిబ్బందిని డిప్యూటేషన్ పై తీసుకోవాలని ఆదేశించారు. వైద్య శాఖ లో అనుభవజ్ఞులైన సిపిఆర్ నిపుణులను నియమించాలని ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది అవసరమైన ఫైర్ ఇంజన్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్సైజ్ అధికారులు ఉత్సవాల సమయంలో మద్యం షాపులు మూసి వేయించాలని ఆదేశించారు. ఈసారి శ్రీరామనవమి వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని దానికి తగినట్లుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీరామనవమి వేడుకలకు ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతారని మంత్రి తెలిపారు. మూడు రోజుల్లో మాడవీధుల విస్తరణకు అవసరమైన స్థల సమీకరణకు డబ్బులు చెల్లించి, శ్రీరామనవమి రోజున ముఖ్యమంత్రి చేతుల మీద గా మాడవీధుల విస్తరణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఈ సమీక్షా సమావేశంలో ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,ఆర్డీవో దామోదర్ రావు మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారతీయుల హృదయాలలో ఉత్తేజం నింపిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్......!

- నేటి మతోన్మాదులను తరిమేందుకు ఇంటికో భగత్ సింగ్ కదలి రావాలి...!
- సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్.
- అట్టహాసంగా సిపిఐ ఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్ సందేశ్ యాత్ర.....!




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్:**భరతమాత బానిస సంకెళ్లు తెంచేందుకు 23 ఏంట్లకే ఉరికొయ్యలను ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, లు భారతీయుల గుండెల్లో ఉత్తేజాని నింపి స్వతంత్ర పోరాటాన్ని బలోపేతం చేశారని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. ఆదివారం షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 94వ వర్ధంతి సందర్భంగా సిపిఐఎం ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన నిర్వహించిన సందేశ్ యాత్రలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏజే రమేష్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం జరిగిన స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ రాజు గురు సుక్కు దేవ వంటి ఎంతోమంది వీరులు యువకులు తమ ప్రాణాలను బలిదానం చేశారని గుర్తు చేశారు. అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను లెక్కచేయకుండా భరతమాత బానిస సంకెళ్లు తెంచేందుకు ఉరికొయ్యలను ముద్దాడిన యువకిశోరాలను నేటి పాలకులు విస్మరిస్తున్నారని ఆరోపించారు. జనియల్ వాల బాగ్ లో జరిగిన దురగాంతం తోచరించిపోయిన భగత్ సింగ్ విప్లవ బాట పట్టారని అన్నారు. తమ సిద్ధాంతాలు తమ ఆలోచనలు ప్రపంచానికి తెలియాలన్న లక్ష్యంతోనే పార్లమెంటులో పొగ బాబులు విసిరి తమ ఆలోచనలను కరపత్రం రూపంలో పంచారని ఆ కేసులో ఉరిశిక్ష విధించినప్పటికీ ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధమయ్యారే తప్ప బ్రిటిష్ వారి వద్ద క్షమాభిక్ష కోరలేదని రమేష్ స్పష్టం చేశారు. దేశంలో మోతి అధికారం చేపట్టాక రోజురోజుకి పెరిగిపోతున్న మతోన్మాదాన్ని తరిమికొట్టేందుకు ఇంటికో భగత్ సింగ్ కదలి రావాలని ఏజే రమేష్ పిలుపునిచ్చారు. ఒకే దేశం ఒకే ఎన్నికతో పాటు ఒకే మతం ఉండాలని బిజెపి సూచిస్తుందని బిజెపి ఆర్ఎస్ఎస్ మత విద్వేష ఉచ్చులు యువత పడవద్దని ఏజే రమేష్ కోరారు. డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ వంటి వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు యువతను సవీకరించి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మించాలని కోరారు. మతోన్మాదుల చేతి నుండి దేశాన్ని రక్షించడమే భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ వంటి మహనీయులకు మనమిచ్చే నిజమైన నివాళి అని ఏజే రమేష్ స్పష్టం చేశారు. అనంతరం బ్రిడ్జి సెంటర్ నుండి డీజే విప్లవ గీతాలతో భగత్సింగ్ సందేశ యాత్ర పట్టణ పుర వీధుల్లో పర్యటించి పాత మార్కెట్లో గల భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి ధనకొండ రాఘవయ్య అజయ్ కుమార్ డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు దారిశెట్టి సతీష్ బాబు ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రవి నాయకులు భూపేంద్ర తోపాటు పార్టీ కార్యకర్తలు యువజన విద్యార్థి సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు.

- బొంబాయి కాలనీ మహమ్మదీయ మజీద్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న
- పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్:**మతసామరస్యానికి ఇఫ్తార్ విందు ప్రతీక అని మహమ్మద్ ప్రవక్త ప్రబోధనలను నేటి సమాజానికి ఎంతో అవసరమని పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. సింగరేణి కార్మిక నాయకులు పూకంటి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బాంబే కాలనీ మహమ్మదీయ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు.
తెలంగాణ ముస్లిం సమాజానికి తెలంగాణ సాధకులు తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ఎన్నో మంచి పనులు చేశారని ముస్లింలకు ఆయన అండగా ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు కార్యక్రమాల ను ఈ సందర్భంగా కెసిఆర్ సేవలను కొనియాడారు. హిందూ ముస్లిం భాయి భాయి అన్న నినాదాన్ని ముందుకు తీసుకువెళ్లాలని ఆయన ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. కార్మిక నాయకులు ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ ఇందు ఇచ్చే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ సింగరేణి ముస్లిం ఉద్యోగులతో ప్రభాకర్ రావు బృందానికి విడదయలేని అనుబంధం ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ముస్లిం సోదరుల తో ప్రత్యేక ప్రార్థనలు ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వి ప్రభాకర్ రావు, పోశం నరసింహారావు, కురి నాగేశ్వరరావు, ఎస్ పి ఎస్ ఎన్ వర్మ, కాపా శివాజీ ,దాసి వీరభద్రయ్య, ఇందూరి శంకర్ ,మాదాసి శ్రీనివాస్, కలగూర శంకర్,ఎస్ రామారావు, ఎస్ మోహన్ రావు ,టీఎస్ ప్రసాద్, బి బాలాజీ, కుంటా లక్ష్మణ్,ఏ అప్పారావు, ఐ ఎఫ్ టి యు నాయకులు యస్ డి నా సర్ పాషా ముస్లిం మత పెద్దలు ఎండి హబీబ్, అమీన్, షేక్ కుద్దూస్,ఎండి షాబుద్దీన్, పర్వేజ్, ఇమామ్,ఇస్మాయిల్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# దంగేటి చంద్రశేఖర్ జ్ఞాపకార్ధం వృద్దులకు నిరుపేదలకు అన్నసమర్పణ



**విశాఖపట్నం పెన్ పవర్:**విశాఖపట్నం,కే ఆర్ ఎం కోలనీ, నివాసస్తులు, స్వర్గీయ దంగేటి చంద్రశేఖర్ జ్ఞాపకార్ధం,వృద్దులకు,నిరుపేదలకు అన్నసమర్పణ, స్వీట్స్, పంపిణీ సమాజ సేవకుడు. పంపాన ఆనంద్, ఆద్వర్యంలో,విశాఖపట్నం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిరాశ్రాయుల వసతి నందు నిరుపేదలకు,వృద్ధులకు అనాథలకు అన్నసమర్పణ, అందజేయడంమైనది. ఈ కార్యక్రమం లో వారి సత్యవతి ,వారి కుమారులు శశికిరణ్, అభిషేక్,స్నేహితులు, భాస్కర్,పోలరాజు, నాయుడు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్,సమాజ సేవకుడు, పంపానా ఆనంద్, సొసైటీ, నిర్వాహకులు మురళి పాల్గొన్నారు.

# వివిధ సంఘాలచే బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం



**పలమనేరు పెన్ పవర్:** పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎల్ భాస్కర్ ను, వివిధ సంఘాల ప్రతినిధులు మరియు సభ్యులు సత్కరించారు.

ఇందులో భాగంగా పలమనేరులోని ఎన్ హెచ్ ఆర్ సి సి ఎఫ్ చైర్మన్ మాదేష్ ఆధ్వర్యంలో,
ఎల్ భాస్కర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా మాదేశ్ మాట్లాడుతూ... న్యాయవాది ఎల్ భాస్కర్ గతంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడం, ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని కొనియాడారు. నేడు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన శుభ సందర్భంగా ఆయనను శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో, మరిన్ని, ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి సి ఎఫ్ టీం నేషనల్ లీగల్ అడ్వైజర్ బాలాజీ, నేషనల్ జనరల్ సెక్రెటరీ మధుమోహన్రావు, నేషనల్ కోఆర్డినేటర్ శివ శంకర్, పలమనేరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు జిక్రియ,ఆక్టివ్ మెంబర్ జయంతి తదితరులు పాల్గొన్నారు.
అంతేకాక

బి సి సంఘాలచే ఎల్. భాస్కర్ కు సన్మానం.
పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన న్యాయవాది ఎల్. భాస్కర్ కు ఆదివారం అయన కార్యాలయం లో బి. సి. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. కృష్ణమూర్తి, వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు, బహు జన హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గంపల గంగరాజు, వి. ఆర్. ఎస్. ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల విజయ్ మోహన్, వాల్మీకి సంఘ నాయకులు బి. లక్ష్మన్న, టి. మంజు నాథ్, కొటికి శేఖర్, ఎం. నరసింహులు, బాలాజి లు కలిసి ఘనంగా సన్మానించారు. బడుగు, బలహీన వర్గాల వారికి న్యాయం చేయడంలో ముందుండే వ్యక్తి గా ఎల్. భాస్కర్ కు గుర్తింపు ఉందని పేర్కొన్నారు.

# రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షున్ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేతలు

- జిల్లా అధ్యక్షునిగా నియమితులైనందుకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు
- చెట్ల వెంకటేష్ ఆధ్వర్యంలో రాజ్ భూపాల్ ను సన్మానించిన నాయకులు





**షాద్ నగర్: పెన్ పవర్:**:రంగారెడ్డి జిల్లా బీజేపీ రూరల్ అధ్యక్షుడుగా ఎన్నికైనా శ్రీ పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను మర్యాదపూర్వక కలిసి సన్మానించినా షాద్ నగర్ బీజేపీ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్, లీగల్ సెల్ నాయకులు కాసోజు శివ ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రంగరెడ్డి జిల్లాలో జరగబోయే ప్రతి ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి లు విజయం సాధించాలని కోరారు ప్రతి కార్యకర్త ఒక్క సైనికుడిలా పని చేసి భారతీయ జనతా పార్టీ ని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు మురళీధర్ రెడ్డి, కిరణ్ గౌడ్ ,శేఖర్ గౌడ్ ,కటికల రాజు,రాఘవేందర్,శ్రీనాథ్,రాజు,అజయ్,మనోహర్,కందివనం అజయ్ ,శేఖర్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# భారత ప్రజల హృదయాల్లో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు శాశ్వతంగా నిలిచిపోతారు.



- పి డి యస్ యూ డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు మునిగేలా శివ ప్రశాంత్ డి.రామ్ చరణ్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్:**భగత్ సింగ్, రాజగురు, సుఖదేవులు తమ నిండు ప్రాణాలను అర్పించి భారత ఉపఖండాన్ని ప్రభావితం చేసిన భారత విప్లవ వీరుల స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి, హిందూ మతోన్మాధ ఫాసిజానికి, కులతత్వానికి, పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా లౌకికవాదం, సోషలిజం కోసం పోరాటాన్ని కొనసాగించాలని పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు ద%శీ%డుగుల రామ్ చరణ్ , డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ అన్నారు.
ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా పి డి యస్ యూ, ఆధ్వర్యంలో భద్రాచలం జూనియర్ కళాశాల గ్రౌండ్ దగ్గర భగత్ సింగ్ విగ్రహానికి డివిజన్ అధ్యక్షుడు, కార్యదర్శి లు పూలమాల వేసి భగత్ సింగ్, రాజగురు సుఖదేవ్ ల కు నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ

స్వతంత్ర సమరానికి భగత్ సింగ్ ఒక స్ఫూర్తి చిహ్నమని భగత్ సింగ్ ఆయన సహచరులు రాజ గురు సుఖదేవుల జీవితంలో అసాధారణమైన త్యాగ నిరతితో ప్రాణాలర్పించారని కొని ఆడారు. సామ్రాజ్యవాదం పై రాజీ పడకుండా మతతత్వాన్ని, కులతత్వాన్ని తుదికంటా వ్యతిరేకించి, బూర్జువా, భూస్వాముల పాలనను గట్టిగా తిరస్కరించి భారత సమాజానికి ఏకైక ప్రత్యామ్నాయమైన మార్క్సిజం పట్ల,సోషలిజం పట్ల దృఢమైన విశ్వాసాన్ని కలిగిన భగత్ సింగ్ లాంటి మహా మేధావిని దేశం కోల్పోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ ను ప్రభావితం చేసిన గధర్ వీరులు,జలియన్ వాలాబాగ్ లాంటి దుర్ఘటనల ప్రేరణతో అతి చిన్న వయసులోనే సాహసం,దేశభక్తి, నైతిక విలువల పట్ల కట్టుబాటుతో ముందుకొచ్చిన భగత్ సింగ్ అతని సహచరుల పేర్లు భారత ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నాటుక పోతాయని అన్నారు. నా ఏకైక లక్ష్యం నా దేశం దాస్య సుంకలాల నుండి బయటపడడం,నేను కోరుకున్నది ఒక్కటే స్వాతంత్రం నా ఏకైక కళ అంటూ నాకు ఒకటి కంటే ఎక్కువ జన్మలు లభిస్తే ప్రతి జన్మలోను నా దేశం కోసం త్యాగం చేస్తానని ప్రకటించిన కర్తార్ సింగ్ శరభ చేసిన త్యాగం వరసలోనే భగత్ సింగ్ ప్రయాణించాడని తెలిపారు.
భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి తమ ప్రత్యేకతను చాటుకున్నారని తెలిపారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసల ను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి బలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన భద్ర్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్:**భద్రాచలం మండలంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసినటువంటి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు.

ఎంపీని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్ , మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగల శ్రీనివాసరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ జిందా,భూక్య రంగా, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ధనకొండ ప్రసన్న, అన్నెం రామ్ రెడ్డి, రాసమల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**చౌటుప్పల్ మండల పెన్ పవర్:**చౌటుప్పల్ మండలంలోని చైతన్య జూనియర్ కళాశాల(2008-2010) విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు మండల పరిధిలోని దండు మల్కాపురం గ్రామ శివారు ఆందోల్ మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో గల ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. సరిగ్గా 15 ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంజాయ్ చేశారు. అనంతరం తోటి విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుని వారి వారి కష్ట సుఖాలు తెలుపుకుని మోమెంటో లు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ లెక్చరర్ శ్రీనివాస్ రెడ్డి సార్, విద్యార్థులు మహమ్మద్ తాజ్, ఎడ్ల రాఘవేందర్, ఊదరి శ్రీనివాస్, కోత్వాల్ లిఖిత్ కుమార్, మిరియాల శివకుమార్, నల్లా అరుణ్ కుమార్, ఐతరాజు అశోక్, తంగడిపల్లి నరహరి, వెంకట్ రెడ్డి, లింగస్వామి, కృష్ణ, ఓబుల్ రెడ్డి, సాయిరాం రెడ్డి, విద్యార్థిని శిల్పారెడ్డి, స్నేహలత రెడ్డి, స్వాతి, సుస్మిత, సరిత, మాధవి, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు

# కంచన పెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి.

**సొంత నిధులతో , ఆర్థిక సహాయం అందజేత.**

**రేసు బుచ్చిరెడ్డి సొంత నిధులతో.**

**వలిగొండ మండలం పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని కంచనపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి ఆర్థిక సహాయం అందజేసినారు. ఇటీవల అనారోగ్యం కారణం వలన కొలిచేలిమి గంగమ్మ గారు స్వర్గస్తులయ్యారు, కొలిచేల్మి అంజయ్య యాదయ్య, కుమారులు వాళ్ళ కుటుంబానికి 10 వేల రూపాయలు అందజేసి వారి కుటుంబానికి భరోసా ఆర్థిక సాయము చేశారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు దేగల అంజయ్య యాదవ్,పన్నాల మల్లారెడ్డి, ,దొడ్డి బిక్షపతి,వంగాల కుమార్,ఈరపాక నర్సింహా,ఈరపాక సుధాకర్,కొలిచేలిమి యాదయ్య,మన్నెం ప్రభాకర్రెడ్డి, వడ్డెబోయిన మీనయ్య,వడ్ల కొండ లాలయ్య,మన్నెం సిద్దిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని అభినందించిన ఎమ్మెల్యే



**పలమనేరు పెన్ పవర్:** పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన, ఎల్. భాస్కర్ ను పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమర్నాథ్ రెడ్డి ఆయన కార్యాలయంలో, ప్రత్యేకంగా అభినందించారు. ఎల్.భాస్కర్ కు శాలువా కప్పిసన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. భాస్కర్, గౌరవ అధ్యక్షులు కె. లక్ష్మీపతి,కార్యదర్శి బర్కత్, ఉపాధ్యక్షులు షేక్ షరిఫ్, చంద్రశేఖర్, సహ కార్యదర్శి జి. ఆర్. రవి, కోశాధికారి ఫామిద్ బాషా,స్పోర్ట్స్ కార్యదర్శి రంజిత్ షా, లైబ్రరీ సెక్రటరీ ఇబ్రహీం బాషా, సీనియర్ న్యాయవాదులు భాగీరథి కుప్పరాజు,ఎస్.రెడ్డెప్పశెట్టి, రాజారెడ్డి, కె.జగదీశ్, ఎస్.లక్ష్మణ్ రెడ్డి, ఇ.కృష్ణ, ఎన్.నారాయణ రెడ్డి, పి. ఆర్.లోకేష్, ఆరిఫుల్లా ఖాన్,బి.గిరీష్, రాజు, రాజీవ్ గాంధీ, రాజశేఖర్, సుబ్బరామయ్య, సంధ్య, పుష్పాంజలి, చాందిని పలువురు న్యాయవాదులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఘనంగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ బీవీ రాజు జన్మదిన వేడుకలు....!

- దివ్యాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్:**దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ చైర్మన్ బివి రాజు జన్మదిన వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక దివ్యాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ బీవీ రాజు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. పేదలకు బడుగు బలహీన వర్గాలకు చేయూతని అందించడమే కాకుండా సమాజంలో వివక్షతకు వేధింపులకు గురి అవుతున్న మహిళలను చైతన్యవంతులను చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారు అని కొనియాడారు. సమాజంలో తమ వ్యక్తిగత స్వార్థాలను పక్కనపెట్టి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న బీవీ రాజు జన్మదిన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ కేంద్రాలలో సేవా కార్యక్రమాలు రూపొందించామని ఆమె తెలిపారు. బివి రాజు పూర్తి ఆర్య ఆరోగ్యాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బోర్డర్ లో ఏఐ రోబోలు.. ఏమేమి చేస్తాయంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ సరిహద్దుల వద్ద నిత్యం సైన్యం పహారా కాస్తుందనే సంగతి తెలిసిందే. అయితే... ఇకపై బోర్డర్ దగ్గర భద్రతను నిర్వహించడానికి అస్సాంలోని గువాహటి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) పరిశోధకులు అధునాతన రోబోలను అభివృద్ధి చేశారని అధికారులు తెలిపారు. ఈ రోబోలు ఏ స్థాయిలో పెర్ఫార్మ్ చేస్తాయనేది వెల్లడించారు. అవును... బోర్డర్ లో సెక్యూరిటీ కోసం అస్సాంలోని ఐఐటీ పరిశోధకులు అధునాతన రోబోలను అభివృద్ధి చేశారు. అత్యంత సవాళ్లతో కూడిన అంతర్జాతీయ సరిహద్దులను నిరంతరం పర్యవేక్షించడానికి ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత రోబోలు అద్భుతంగా పనిచేస్తాయని.. ఈ ఏఐ ఆధారిత నిఘాతో చాలా ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ఐఐటీలోని డీఏ స్పాటియో రోబోటిక్ లాబొరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ అనే స్టార్టప్ అభివృద్ధి చేసిన ఈ రోబోలు రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ నుంచి గుర్తింపు పొందినట్లు తెలుస్తోంది. భారత సైన్యం ఇప్పటికే ఈ నిఘా వ్యవస్థ కోసం ఫీల్డ్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన డీఏ స్పాటియో రోబోటిక్ లాబొరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ అర్నబ్ కుమార్ బర్మాన్... మాన్యువల్ పెట్రోలింగ్ పై ఆధారపడే సంప్రదాయ భద్రతా చర్యలకు భిన్నంగా ఈ రోబోలు స్వయంప్రతిపత్త వ్యవస్థను కలిగి ఉంటాయని అన్నారు. ఇవి అన్ని వాతవరణ పరిస్థితుల్లో సమర్థవంతంగా పనిచేస్తాయని తెలిపారు. అంతర్జాతీయ సరిహద్దుల్లో దుండగులు డ్రోన్లను పంపడం, చొరబాట్లకు ప్రయత్నించడం వంటివి చేసినప్పుడు ఈ రోబోల సెన్సార్లు వెంటనే గుర్తిస్తాయని.. అలర్ట్ చేస్తాయని అర్నబ్ కుమార్ తెలిపారు. నావిగేషన్, ఏఐ ఆధారిత నిఘాతో కూడిన ఈ వ్యవస్థ సరిహద్దు రక్షణ, కీలకమైన మౌలిక సదుపాయాల నిఘా విప్లవాత్మక మార్పు కానుందని అన్నారు. ఇదే సమయంలో... జాతీయ, అంతర్జాతీయ భద్రత విషయంలో ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి ఏఐ ఆధారిత అత్యాధునిక నిఘా పరికరాలను అభివృద్ధి చేయాలనేది తమ లక్ష్యమని పేర్కొన్నారు.

# 'రోజంతా నైటీ వేసుకోమంటున్నాడు'... భర్తపై భార్య పోలీసులకు ఫిర్యాదు!

**హైదరాబాద్ పెన్ పవర్:** గుజరాత్ లోని అహ్మదాబాద్ లోగల జుహాపురాకు చెందిన 21 ఏళ్ల ఓ మహిళ.. తన భర్త, అత్తమామలు వేధింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేసింది. ఇంట్లో ఉన్నప్పుడు రోజంతా నైటీ ధరించాలని భర్త బలవంతం చేస్తున్నాడని.. తాను ఎప్పుడు పడుకోవాలో, ఎప్పుడు నిద్రలేవాలో ఆయనే డిసైడ్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది!

అవును... 2023 మే నెలలో సౌదీ అరేబియాలో ఆ మహిళకు, ఓ డాక్టర్ కు వివాహం అయ్యింది. వివాహం తర్వాత ఆ మహిళ బాపునగర్ కు వెళ్లింది. అక్కడ భర్త, అత్తమామలతో నివసిస్తుంది! ఈ క్రమంలో తన భర్త డాక్టర్ అని, తాగుడుకు బాగా బానిసైపోయాడని, మాటలతో దూషించాడని ఆమె ఆరోపించింది. ఈ సమయంలో అత్తమామలకు అతని ప్రవర్తనపై ఫిర్యాదు చేస్తే... వారు కూడా అతనికే మద్దతు ఇచ్చి, మరింత దుర్భాషలాడటం ప్రారంభించారని ఆమె ఆరోపించారు. తాను ఎప్పుడు నిద్రపోవాలి, ఎప్పుడు లేవాలి అన్నీ ఆయనే నియంత్రిస్తున్నాడని.. ఆయన పడుకునే ముందు అతని కాళ్లకు మసాజ్ చేయాల్సి వస్తోందని కూడా ఆమె పేర్కొంది. ఈ క్రమంలో... గత ఏడాది మే నెలలో ఫ్యామిలీ అంతా కాశ్మీర్ కు వెళ్లి వచ్చిన తర్వాత పరిస్థితి మరింత దిగజారిందని.. ఆ ట్రిప్ తర్వాత తాను తన పుట్టింటికి తిరిగి వచ్చేసినట్లు తెలిపారు. ఈ సమయంలో మధ్యవర్తిత్వం కోసం ప్రయత్నించినప్పటికీ ఆమె భర్త రాజీకి ప్రయత్నించలేదని ఆమె ఆరోపించారు. దీంతో... తాజాగా ఆమె వెజల్పూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆమె చేసిన ఆరోపణలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే... ఆమె భర్త నుంచి కానీ, ఆ ఫ్యామిలీ మెంబర్స్ నుంచి కానీ ఎలాంటి ప్రకటనలు వెలువడలేదు!



# తాలిబాన్ నాయకుడికి స్వేచ్ఛ... ట్రంప్ సంచలన నిర్ణయం ఎందుకంటే..?

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ఎన్నో సంచలన నిర్ణయాలు తీసుకొన్న సంగతి తెలిసిందే. ఇందులో కొన్ని ప్రపంచ దేశాలకు షాకిస్తే.. కొన్ని అమెరికా పౌరులకూ షాకిచ్చాయని చెబుతారు. ఈ సమయంలో తాలిబాన్ కీలక నాయకుడి విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అవును... అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు తీసుకున్న అనంతరం డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకొంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. ఆ జాబితాలో మరో నిర్ణయం చేరింది. ఇందులో భాగంగా... తాలిబాన్ కీలక నాయకుడికి ట్రంప్ స్వేచ్ఛను ప్రసాదించారు. గతంలో అతడిపై ప్రకటించిన క్యాష్ రివార్డును ఎత్తివేశారు. వివారాల్లోకి వెళ్తే... తాలిబాన్ కీలక నాయకుడు సిరాజుద్దీన్ హక్కానీపై గతంలో 10 మిలియన్ డాలర్ల బహుమతిని అమెరికా ప్రకటించింది. ఎవరైనా సరే అతడిని పట్టిచ్చినా.. లేదా, అతడు ఎక్కడున్నాడనే సమాచారాన్ని తెలియజేసినా ఈ రివార్డు దక్కించుకోవచ్చని తెలిపింది. అయితే... తాజాగా ఆ రివార్డును ట్రంప్ సర్కార్ ఎత్తేసింది. ఈ సందర్భంగా.. తమ చెరలో ఉన్న దేశస్తుడిని విడుదల చేసిన నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని ఆఫ్ఘనిస్తాన్ హోం మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అబ్దుల్ మతీన్ ఖనీ తెలిపారు. వాస్తవానికి 2008లో ఆఫ్ఘన్ రాజధాని కాబుల్ లోని సెరెనా హోటల్ లో అమెరికా పౌరుడు డేవిడ్ హెస్లాతో పాటు ఆరుమంది మృతికి హక్కానీ ప్రధాన సూత్రధారి. ఆ తర్వాత అతన్ని హిట్ లిస్ట్ లో చేర్చింది అమెరికా. ఈ నేపథ్యంలో.. రెండేళ్లుగా అమెరికా చెరలో మగుతున్న అమెరికా పౌరుడు జార్జ్ గ్లెజ్మాన్ ను రిలీజ్ చేసినట్లు ఆఫ్ఘన్ ప్రభుత్వం తెలిపింది. గత వారమే అతనికి విముక్తి కల్పించినట్లు పేర్కొంది. దీని తర్వాత సిరాజుద్దీన్ పై విధించిన నగదు బహుమతిని అమెరికా ఎత్తేసింది. ఈ చర్చలకు ఖతర్ మధ్యవర్తిత్వం వహించగా.. జార్జ్ ని విడిపించడానికి రంగంలోకి దిగిన ట్రంప్.. హక్కానీ విషయంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.





# ప్రజలు మార్కులు వేస్తేనే ... యనమల సంచలన కామెంట్స్ !



**హైదరాబాద్ పెన్ పవర్:** టీడీపీ పుట్టిన నాటి నుంచి ఆ పార్టీలోనే ఉంటూ వచ్చిన సీనియర్ నేతలలో యనమల రామక్రిష్ణుడు ఒకరు. ఆయన ఈ రోజుకీ పొలిట్ బ్యూరో మెంబర్ గా ఉన్నారు. ఆయన లేని టీడీపీ కేబినెట్ 2024ది కావడం విశేషం. ఎన్నో సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవులు అనేకం చేపట్టిన యనమల రెండు టెర్ములు 12 ఏళ్ళ పాటు ఎమ్మెల్సీగా వ్యవహరించారు. ఆయన తాజాగా రెండవ పర్యాయం ఎమ్మెల్సీగా తన పదవీ కాలం పూర్తి చేసుకున్నారు. ఈసారి ఆయనకు రెన్యూల్ చేస్తారని అనుకున్నా కుదరలేదు. దాంతో చివరి రోజు పదవీ విరమణ చేసిన ఎమ్మెల్సీల కోసం ఏర్పాటు చేసిన వీడ్కోలు మీటింగ్ కి కూడా ఆయన గైర్ హాజరు అయ్యారు. అంతే కాదు బడ్జెట్ సెషన్ చివరి రోజున నిర్వహించిన ఫోటో సెషన్ కి కూడా హాజరు కాలేదు. దాంతో యనమల మళ్ళీ ఎమ్మెల్సీగా చాన్స్ దక్కలేదన్న దాని మీద ఆగ్రహంతో ఉన్నారని అందుకే సీఎం చంద్రబాబు తో ఫోటో సెషన్ కి సైతం రాలేదని ప్రచారం సాగింది ఈ నేపథ్యంలో ఒక యూట్యూబ్ చానల్ కి ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో ఆయన అనేక అంశాలను ప్రస్తావించారు. మరీ ముఖ్యంగా తాను ఫోటో సెషన్ కి గైర్ హాజరు కావడం మీద మాట్లాడుతూ తనకు ఆరోగ్యం సరిగ్గా లేనందువల్లనే వెళ్ళలేదని అన్నారు. ఇందులో వేరే విషయం ఏమీ లేదని అన్నారు. ఇక తాను తన పదవీ కాలాన్ని సక్సెస్ ఫుల్ గా పూర్తి చేసుకున్నాను అని చెప్పారు. తనకు ఎంతో సంతృప్తి ఉందని అన్నారు. తన వయసు ఏడు పదులు దాటిందని అన్నారు ఇంకా పరుగులు పెట్టమంటే ఈనాటి యువతతో సాటిగా పరుగులు పెట్టలేమని అన్నారు. యంగ్ స్టర్స్ రావాలని కోరుకునే వారిలో తాను ఒకరిని అన్నారు. టీడీపీ మరో నాలుగు దశాబ్దాల పాటు బలంగా కొనసాగాలీ అంటే కొత్త రక్తం రావాల్సిందే అన్నారు. తనకు రాజకీయాల్లో తెలిసింది ఒక్కటే పార్టీ ఒక్కటే గుర్తు అని ఆయన అన్నారు. తాను టీడీపీని సైకిల్ ని తప్ప మరో వైపు చూసేది ఈ జనంలో లేదని అన్నారు. మరో వైపు చూస్తే తునిలో తన కుమార్తె దివ్య చక్కగా పనిచేస్తున్నారని తెలిపారు. ఆమె ఉన్నత విద్యావంతురాలు అని ఆమె నియోజకవర్గంలో అభివృద్ధి పట్ల నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు.

తన వరకూ చూస్తే పార్టీ కోసమే పనిచేస్తాను అని యనమల చెప్పారు. పనిచేసే ఓపిక అయితే ఉందని ఆయన అన్నారు. అందువల్ల పార్టీ పరంగా ఏ బాధ్యత ఇచ్చినా సిద్ధమని చెప్పారు. అంటే యనమల 2026లో ఖాళీ అయ్యే రాజ్యసభ సీట్ల మీద చూస్తున్నారని అంటున్నారు. ఆ పదవి ఇస్తే ఆయన పెద్దల సభకు వెళ్ళాలని అనుకుంటున్నారని అంటున్నారు. మరి ఆ విధంగా పార్టీ యనమలను రాజ్యసభకు ఎంపిక చేస్తుందా అన్నది చూడాలి. మరో వైపు చూస్తే యనమల వైసీపీ అధినేత జగన్ తీరు మీద విమర్శలు గుప్పించారు. జగన్ కి ప్రతిపక్ష హోదా అన్నది రాదని అన్నారు. కోరం ప్రకారం 18 మంది సభ్యులు ఉంటేనే లీడర్ ఆఫ్ అపొజిషన్ పదవి దక్కుతుందని అన్నారు. జగన్ కి కూడా ఆ విషయం తెలుసు అని అయినా ఆయన దానిని రాద్ధాంతంగా చేస్తున్నారని అన్నారు. తాను మళ్ళీ అధికారంలోకి వస్తే అధికారుల సంగతి చూస్తాను అని జగన్ అనడం పట్ల యనమల ఫైర్ అయ్యారు. బెదిరింపు రాజకీయాలు ప్రజాస్వామ్యంలో కుదిరేవి కావని అన్నారు. అయినా మరో నాలుగేళ్ళకు పైగా కూటమి అధికారంలో ఉంటుందని అప్పటిదాకా వైసీపీని ఎలా నిలుపుకుంటారో కూడా జగన్ ఆలోచించుకోవాలని అన్నారు. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు లోకేష్ దాకా చూసిన యనమల ఆ ముగ్గురిలో ఎవరికి ఎన్ని మార్కులు వేయాలన్న దాని మీద మాట్లాడుతూ మార్కులు వేయాల్సింది తాను కాదని ప్రజలు అని చెప్పారు. ప్రజలు మార్కులు వేస్తేనే ఎవరైనా ఎంతటి స్థాయిలో అయినా ఉండగలరని అన్నారు. మొత్తానికి చూస్తే యనమల అసంతృప్తితో కొంత ఉన్నా కూడా టీడీపీలో తనకు అవకాశాలు ఏమైనా దక్కకపోతాయా అన్నది ఆలోచిస్తున్నారని అంటున్నారు.

# మర్రి తర్వాత వైసీపీకి గుడ్ బై చెప్పే ఎమ్మెల్సీ ?

**హైదరాబాద్ పెన్ పవర్:** పాంచ్ పటాకా అన్నట్లుగా అయిదురుగు ఎమ్మెల్సీలు వైసీపీని వీడిపోయారు. దీనికి పోతుల సునీత తోవ తీశారు. అదే బాటలో కర్రి పద్మశ్రీ, కళ్యాణ్ చక్రవర్తి, జయమంగళ వెంకటరమణ నడిచారు. లేటెస్ట్ గా చూస్తే కనుక వైఎస్సార్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు అయిన మర్రి రాజశేఖర్ పార్టీని వీడి వెళ్ళారు.

ఇపుడు ఆరవ ఎమ్మెల్సీ ఎవరా అని చర్చ అయితే జోరుగా సాగుతోంది. అయితే ఆ ఆరవ ఎమ్మెల్సీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వారే అవుతారని అంటున్నారు. ఆయన మూడు దశాబ్దాల రాజకీయ జీవితం కలిగిన సీనియర్ మోస్ట్ నేత తోట త్రిమూర్తులు అని ప్రచారం సాగుతోంది. ఆయన 1994లో తొలిసారి రామచంద్రపురం నుంచి గెలిచారు. ఆ తరువాత అనేక సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన టీడీపీ కాంగ్రెస్ ప్రజారాజ్యం వైసీపీ ఇలా పార్టీలు ఎన్నో మారారు. ఇక ఆయన వైసీపీలోకి వచ్చాక ఎమ్మెల్సీ పదవి దక్కింది. ఇవన్నీ ఇలా ఉంటే ఇంతటి సీనియర్ నేత అయినా మంత్రి కావాలన్న కోరిక అయితే ఆయనకు తీరలేదు. ఇపుడు ఆయన తన కుమారుడిని రాజకీయ వారసుడిగా చూసుకోవాలని చూస్తున్నారు. మరో వైపు చూస్తే ఆయన జనసేనలోకి వెళ్తారని ప్రచారం పెద్ద ఎత్తున వ్యాపిస్తోంది.

ఆయన జిల్లాలో వైసీపీ తరఫున గట్టిగా మాట్లాడుతున్నా అమరావతికి వెళ్తే మాత్రం టోన్ మారుతోందని అంటున్నారు. ఇటీవల బడ్జెట్ సెషన్ సందర్భంగా ఆయన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో సన్నిహితంగా మెలగడంతో ఆయన రూట్ ఎటు వైపు అన్నది మరింతగా చర్చకు వస్తోంది.



పైగా సామాజిక వర్గాల పరంగా జనసేనకు గోదావరి జిల్లాలో ఆదరణ అధికంగా ఉన్న చోట ఆ పార్టీని కాదని వేరే పార్టీ నుంచి రాజకీయం చేయడం కష్టమే అన్నది ఒక సామాజిక వర్గం వారి ఆలోచనగా ఉంది అని అంటున్నారు. ఇక తోట త్రిమూర్తులు విషయం తీసుకుంటే ఆయన వైసీపీలో ఉండలేకపోతున్నారని అంటున్నారు. చాలా కాలంగా ఆయన జనసేనలో చేరుతారని ప్రచారం అయితే పెద్ద ఎత్తున సాగుతూ వచ్చింది. అయితే వైసీపీ ఎమ్మెల్సీలు రాజీనామాలు చేసినా వాటిని చైర్మన్ ఆమోదించక పోవడంతోనే తోట వంటి వారు వెనక్కి తగ్గుతున్నారు తప్ప ఆలోచనలు వేరేగా ఉన్నాయనే అంటున్నారు. ఇంకో వైపు నుంచి చూస్తే కనుక యనమల రామక్రిష్ణుడికి మరోసారి ఎమ్మెల్సీగా చాన్స్ ఇవ్వాలని తోట త్రిమూర్తులు శాసనమండలిలో తన వాయిస్ ని వినిపించడంతో అధికార ప్రతిపక్షాలు రెండూ ఉలిక్కిపడాల్సి వచ్చింది. యనమల టీడీపీ నేత. ఆయనకు మద్దతుగా ఎందుకు తోట తన గొంతుని వినిపించాల్సి వచ్చింది అన్నది మాత్రం అర్థం కావడం లేదని అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే తోట త్రిమూర్తుల పదవీ కాలం మరో రెండున్నరేళ్ళకు పైగా ఉంది అని అంటున్నారు. తనకు ఇదే హోదాతో కనుక పార్టీ మారినా అవకాశం ఇస్తే కనుక పార్టీ మారేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. అలాగే తన రాజకీయ వారసుడికి టికెట్ మీద హామీ ఇచ్చినా ఆయన గాజు గ్లాస్ అందుకుంటారు అని అంటున్నారు. మొత్తానికి చూస్తే తోట త్రిమూర్తులు మూడు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో నాలుగు పార్టీలు మారారు. అందువల్ల ఆయన పార్టీ మారినా అందులో ఆశ్చర్యం లేదన్న విశ్లేషణలు ఉన్నాయి. చూడాలి మరి ఈ ప్రచారంలో వాస్తవం ఎంత ఉందో.

# వైసీపీని ఖాళీ చేస్తాం...పాత నేత కొత్త సౌండ్ !



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీని ఖాళీ చేయడమే టీడీపీ కూటమి లక్ష్యమని బీజేపీ సీనియర్ నేత రెండోసారి ఎమ్మెల్సీగా అయిన సోము వీర్రాజు బిగ్ సౌండ్ చేశారు. ఏపీలో అభివృద్ధికి వైసీపీ విఘాతం అని కూడా అన్నారు. విశాఖ పర్యటనలో భాగంగా సోము వీర్రాజు వైసీపీ నుంచి వచ్చి చేరిన వారికి బీజేపీ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైసీపీని మళ్ళీ జనాలు ఎన్నుకోరని స్పష్టం చేశారు. అసెంబ్లీకి వెళ్ళని వారికి పదవులు ఎందుకు అని జగన్ మీద హాట్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీకి రావాలీ అంటే ప్రతిపక్ష హోదా కావాలని జగన్ కోరుతున్నారని కానీ ఇదే జగన్ కి 2014 నుంచి 2019 మధ్యలో ప్రధాన ప్రతిపక్ష హోదాకు సరిపడా సీట్లు ఇచ్చి జనాలు పంపించారని గుర్తు చేశారు. కానీ అపుడు ఆయన చేసిందేంటి అని సోము నిలదీశారు. జగన్ తొలి మూడేళ్ళు మాత్రమే అసెంబ్లీకి హాజరయ్యారని ఆ తరువాత ఆయన అసెంబ్లీ ముఖం చూడలేదని అన్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చినా జగన్ చేసేది అదే అని తేల్చేశారు. ఏపీలో పాలన గాడిన పెడుతోంది కూటమి ప్రభుత్వమే అని ఆయన అన్నారు. జగన్ ఏలుబడిలో ఏపీ అన్ని రకాలుగా ఇబ్బందుల పాలు అయింది అన్నది జనాలకు బాగా తెలుసు అని సోము వీర్రాజు ఎద్దేవా చేశారు. విశాఖను పాలనా రాజధాని అని చెప్పిన జగన్ విశాఖ అభివృద్ధికి ఒక్క రూపాయి అయినా ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. కేవలం రుషికొండ మీద అయిదు వందల కోట్ల రూపాయలతో విలాసవంతమైన భవనాన్ని ఆయన కట్టుకున్నారని నిందించారు. వైసీపీ వల్ల ఏమీ కాదని తెలిసే జనాలు ఆ పార్టీని ఓడించారని అన్నారు.

ఇక వైసీపీకి వచ్చే ఎన్నికల్లో 20 శాతం ఓట్లు వస్తే గొప్పే అని కూడా ఆయన అన్నారు. ఈసారి వైసీపీ ఓట్లూ సీట్లూ కూడా దారుణంగా తగ్గిపోతాయని ఆయన అన్నారు. వైసీపీ అధినాయకత్వం తీరు కారణంగానే ఇలా జరుగుతోందని అన్నారు.

మొత్తం మీద చూస్తే ఏపీలో వైసీపీని లేకుండా చేస్తామని సోము వీర్రాజు ప్రకటించారు. మూడు పార్టీలే కూటమిగా ఉన్నాయని ఆ పార్టీలదే భవిష్యత్తు అని ఆయన అన్నారు. అంతే కాదు తెలుగు రాష్ట్రాలకు మరీ ముఖ్యంగా ఏపీకి ఏమి చేయాలో ప్రధాని నరేంద్ర మోడీకి బాగా తెలుసు అని ఆయన చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని ఆదుకోవడంలో కేంద్రం ముందుకు వచ్చి అన్ని విధాలుగా కాపాడిందని ఆయన గుర్తు చేశారు. ఇవన్నీ ఇలా ఉంటే ఎమ్మెల్సీ అయ్యాక సోము గొంతు మారిందని అంటున్నారు. ఆయన జగన్ మీద గతంలో ఎన్నడూ లేని విధంగా తీవ్రంగానే విమర్శలు చేస్తున్నారని అంటున్నారు. ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ గా ఉన్నపుడు ఆయన జగన్ మనిషిగా ముద్ర పడ్డారన్నది టీడీపీ వారి వైపు నుంచి అనుమానంగా ఉంది. దాంతో ఈ అనుమానాలను పటాపంచలు చేసేందుకు సోము జగన్ అన్న పేరు ఎత్తితేనే ఆగ్రహంతో ఊగిపోతున్నారు. మరి దీనిని టీడీపీ తమ్ముళ్ళు నమ్ముతారా సోము నిజంగానే ఇంతటి వీరావేశంతోనే వైసీపీ మీద విరుచుకుపడుతున్నారా అంటే చూడాలి మరి.

# రోజూ ఒక చెంచాడు ఉసిరి పొడితో.. ఊహించని మార్పులు

## మధుమేహం, రక్తపోటు నియంత్రణకు మేలు

## గుండె జబ్బుల నివారణ

## జుట్టు నెరిసిపోయే సమస్యకు పరిష్కారం

## వ్యాధి నిరోధక శక్తి బలోపేతం

ఆరోగ్యంగా ఉండాలని ఎవరికి ఉండదు చెప్పండి..? కానీ, ఆరోగ్యం కావాలంటే తీసుకునే ఆహారం సరైనదిగా ఉండాలి. అన్ని పోషకాలు అందినప్పుడు వ్యాధులపై పోరాడే సామర్థ్యం మన శరీర రోగ నిరోధక వ్యవస్థకు ఉంటుంది. ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సీ అన్నవి వ్యాధి నిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. మరి విటమిన్ సీ, యాంటీ ఆక్సిడెంట్లు దండిగా లభించే ఉసిరి (ఇండియన్ గూస్ బెర్రీ/ఆమ్ల)కి మనం ఎంతో ప్రాధాన్యం ఇవ్వాలి. రోజూ ఒక చెంచాడు ఉసిరి పొడిని తీసుకుంటే చాలు ఆ రోజుకి కావాల్సినంత విటమిన్ సీ శరీరానికి అందుతుంది. ఆ తర్వాత జరిగే మార్పులు కచ్చితంగా కనిపిస్తాయి. ఉసిరికి ఆయుర్వేదంలోనూ ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఉదయం లేచిన తర్వాత గ్లాస్ వేడి నీటిలో (తాగేంత వేడి) ఒక చెంచాడు ఉసిరి పొడి వేసుకుని తాగాలన్నది వైద్యుల సూచన

**ప్రయోజనాలు..**

వ్యాధి నిరోధక శక్తి బలపడుతుంది. దీంతో తరచూ ఇన్ఫెక్షన్ల బారిన పడడం ఉండదు. శరీరంలోని కణాలన్నింటినీ విటమిన్ సీ చురుగ్గా మారుస్తుంది. ముఖ్యంగా తరచూ జలుబు, అలర్జీలు కనిపించే వారికి ఉసిరి చాలా మంచిది.

జీర్ణానికి కూడా ఆమ్ల మేలు చేస్తుంది. జీర్ణరసాల విడుదలకు సాయపడుతుంది. దీంతో తిన్నది మంచిగా జీర్ణం కావడంతోపాటు, మలబద్ధకం కూడా ఉండదు. ఆమ్లలో ఉండే యాంటీ ఇన్ ఫ్లమ్మేటరీ ప్రాపర్టీలు జీర్ణాశయం, పేగుల్లోని ఇన్ ఫ్లమ్మేషన్ ను తగ్గిస్తుంది.

గుండెకు కూడా ఇది మంచి చేస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్ ను నిర్వీర్యం చేస్తాయి. గుండె జబ్బులకు కారణమయ్యే



ఆక్సిడేటివ్ డ్యామేజ్ ను నిరోధిస్తుంది.

ఇక చర్మం, శిరోజాల ఆరోగ్యాన్ని ఉసిరి బలోపేతం చేస్తుంది. ముఖ్యంగా విటమిన్ సీ కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఈ కొల్లాజెన్ చర్మం, కేశ ఆరోగ్యానికి సాయపడుతుంది. జుట్టు నెరిసిపోవడాన్ని కూడా నివారిస్తుంది.

ఉసిరి వల్ల మరో ప్రయోజనం బ్లడ్ షుగర్ ను కూడా నియంత్రణలో ఉంచుతుంది. కార్బోహైడ్రేట్ల మెకానిజంను క్రమబద్ధీకరించే గుణం ఉసిరికి ఉంది. అందుకే రోజూ ఉసిరి తీసుకుంటే మధుమేహం పెరగకుండా ఉంటుంది.

# నీరు తక్కువ తాగితే ప్రమాదమా? ఎక్కువ తాగితే ప్రాణాంతకమా?

## నీరు బాగా తగ్గినా, గణనీయంగా పెరిగినా ప్రమాదమే

## శరీర నీటి పరిమాణంలో సమతూకం అవసరం

## ఎన్నో ముఖ్యమైన జీవక్రియలకు నీరు కావాలి

నీరు తగినంత తీసుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు. మన శరీరాన్ని శుభ్రం చేయడంలో నీటి పాత్ర ఎంతో ఉంటుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపించడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది. శరీర ఉష్ణోగ్రతను సమతుల్యంగా ఉంచుతూ, కణాలను జీవించి ఉంచేలా నీరు చేస్తుంది. అందుకే నీరు ప్రాణాధారం. ఆహారం లేకుండా కొన్ని రోజులు జీవించొచ్చేమో కానీ, నీరు లేకుండా 100 గంటలకు మించి జీవించి ఉండడం కష్టం.

అయితే, నీరు ఎక్కువైనా, తక్కువైనా కొన్ని రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వీటిల్లో ఏ చర్య ఎక్కువ ప్రమాదకరం? ఇటీవలే ఇండియానాకు చెందిన 35 ఏళ్ల మహిళ అధిక పరిమాణంలో నీటిని తాగడం వల్ల మరణించడంతో దీనిపై చర్చ నడుస్తోంది. వాటర్ ఇన్ టాక్సికేషన్ వల్ల ఆమె మరణించినట్టు వైద్యులు ప్రకటించారు. స్వల్ప సమయంలోనే అతిగా నీరు తాగడం వల్ల ఈ పరిస్థితి ఎదురవుతుంది. ఒకవైపు డీహైడ్రేషన్ (నీటి పరిమాణం తగ్గడం) అయినా, ఓవర్ హైడ్రేషన్ (అధిక నీరుతో) అయినా శరీరంలో ద్రవ పరమైన బ్యాలన్స్ తప్పడం వల్ల వచ్చేవే. ఈ రెండింటినీ సకాలంలో చికిత్స ద్వారా పరిష్కరించకపోతే ప్రాణాంతకానికి దారితీస్తుంది. శరీరంలో ఎన్నో ముఖ్యమైన జీవక్రియలకు నీరు అవసరం. అందుకని కావాల్సినంత నీరు తాగడమే సరైన చర్య అవుతుంది. శరీరంలో నీటి పరిమాణం చాలా అధికంగా చేరితే అప్పుడు ఇన్ టాక్సికేషన్ కు దారితీస్తుంది. నీటి పరిమాణం పెరగడం వల్ల ఎలక్ట్రోలైట్స్ పలుచన అయిపోతాయి. అది శరీర సమతూకం తప్పేలా



చేస్తుంది. తలనొప్పి, తల తిరగడం, అయోమయం, వాంతులు, కోమాలోకి వెళ్లడం దీనిలో కనిపిస్తాయి.

అలాగే శరీరంలో నీటి పరిమాణం తగ్గడాన్ని డీహైడ్రేషన్ గా చెబుతారు. శరీర జీవక్రియల నిర్వహణకు నీరు చాలకపోవడం వల్ల పలు సమస్యలు కనిపిస్తాయి. చెమటలు అధికంగా పట్టడం, విరేచనాలు, వాంతుల వల్ల నీరు తగ్గుతుంది. తగినంత నీరు తాగకపోయినా ఇదే పరిస్థితి ఏర్పడుతుంది. నోరు ఎండిపోవడం, అలసట, దాహం వేయడం అనే లక్షణాలు కనిపిస్తాయి. అలా గంటలు గడిచిన కొద్దీ అవయవాల వైఫల్యం ఏర్పడుతుంది. మొదట కిడ్నీల వైఫల్యం కనిపిస్తుంది. అయితే ఈ రెండింటిలో త్వరగా ప్రాణ ప్రమాదం వాటర్ ఇన్ టాక్సికేషన్ (అధిక నీరు వల్ల) వల్లే వస్తుంది. నీరు బాగా తగ్గిపోయినప్పుడు, ఎక్కువైనప్పుడు శరీరం నుంచి కొన్ని లక్షణాలు, సమస్యలు కనిపిస్తాయి. వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా ప్రాణాంతకం కాకుండా చూసుకోవచ్చు. సాధారణ నియమం ప్రకారం 2–3 లీటర్ల వరకు నీరు తీసుకోవాలి. లీటర్ కంటే తగ్గినా, 5 లీటర్ల కంటే పెరిగినా అప్పుడు రిస్క్ వస్తుంది.

# స్టాలిన్ ఉచ్చులో కమలం విలవిల !




**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయాలు అంటే అట్లాగే ఉంటాయి. ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా చేయడమే రాజకీయం. ఈ విద్యలో ఆరి తేరిన వారే అందలాలు అందుకుంటారు. ఇదిలా ఉంటే తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ బీజేపీ మీద మోడీ ప్రభుత్వం మీద విమర్శలు చేస్తున్నారు అని ఇదంతా రాజకీయంగా మామూలే అని అనుకుంటున్నారు కానీ ఆయన ఏకంగా సౌత్ స్టేట్స్ లీడర్స్ ని ఒక చోట చేర్చి మోడీతో ఢీ కొడతారని అసలు ఊహించలేదు. ఏకంగా నలుగురు సీఎంలు స్టాలిన్ మీటింగ్ కి వచ్చారు. అదే విధంగా ఒక ఉప ముఖ్యమంత్రి. ఒక ప్రధాన రాష్ట్రంలో ప్రతిపక్ష నేతతో పాటు కీలక నేతలు అంతా హాజరయ్యారు. అలా వారిని అందరినీ చేర్చి దక్షిణాదికి బీజేపీ అన్యాయం చేస్తోంది అని ఎలుగెత్తిచాటారు స్టాలిన్. అంతటితో ఆయన ఊరుకోలేదు. హైదరాబాద్ లో రెండో విడత మీటింగ్ అన్నారు. ప్రజలలోకి ఈ ఇష్యూని తీసుకుని పోవడానికి బహిరంగ సభను కూడా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. దాంతో దక్షిణాదిన బలపడడానికి కమలం పార్టీ గత కొన్నాళ్ళుగా చేస్తున్న ప్రయత్నాలకు విఘాతం కలుగుతుంది అన్న ఆందోళన అయితే బీజేపీలో మొదలైంది. ఏపీలో ఎన్డీయేను స్థాపించిన బీజేపీ క్రమంగా తెలంగాణా మీదుగా తమిళనాడులోనూ పట్టు సాధించాలని చూస్తోంది.అయితే స్టాలిన్ అండ్ కో ఇపుడు చాటి చెబుతున్నట్లుగా సీట్లూ నిధులు అధికారాలు అన్ని విషయాలలో దక్షిణాదికి తీరని అన్యాయం కేంద్రంలోని బీజేపీ చేస్తోంది అంటే అది జనంలోకి వెళ్తే ఇబ్బందే అని భావిస్తోంది. మరీ ముఖ్యంగా ఇవన్నీ సున్నితమైన అంశాలు. దాంతో బీజేపీ ఆలస్యంగా అయినా మేలుకుంది. స్టాలిన్ మీద గట్టిగా తగులుకుంటోంది. ఆయనది అవినీతి కుటుంబ పాలన అంటోంది. లిక్కర్ స్కాం అని అంటోంది. ఎన్నికల స్టంట్ అంటోంది లేని దానిని తెచ్చి ఇష్యూ చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. దక్షిణాదికి కేంద్రం అన్యాయం చేయదని కూడా ఆయన స్పష్టం చేశారు. స్టాలిన్ లిక్కర్ స్కాం తమ రాష్ట్రంలో జరిగింది అన్న దానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఇతర కీలక నేతలు అంతా కూడా స్టాలిన్ మీద మండిపడుతున్నారు. స్టాలిన్ తన రాజకీయం కోసం బీజేపీని బదనాం చేస్తున్నారు అని కూడా ఫైర్ అవుతున్నారు. అయితే ఇండియా కూటమిలో ఇపుడు స్టాలిన్ ధీటైన నేతగా కనిపిస్తున్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఆయన దక్షిణాదిన కూటమిని కదుతున్నారు. దాంతో ఉత్తరాదిన తన ప్రాబల్యాన్ని నూరు శాతం విస్తరించుకున్న బీజేపీకి ఇక మిగిలింది దక్షిణాది మాత్రమే. అక్కడే ఆ పార్టీ ఆశలు మెండుగా ఉన్నాయి. పవన్ చరిష్మాతో చంద్రబాబు వంటి ఉద్ధండ నేత సహకారంతో బీజేపీని ఇంకా బలోపేతం చేసుకోవాలని ఆ పార్టీ చూస్తోంది. ఇపుడు బీజేపీ ఆశలకు విఘాతం కలిగేలా స్టాలిన్ మార్క్ పాలిటిక్స్ ఉండడంతో కమలనాధులకు మింగుడు పడడం లేదని అంటున్నారు. దక్షిణాదికి అన్యాయం చేయమని పదే పదే బీజేపీ పెద్దలు చెప్పుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది. అయితే డీలిమిటేషన్ ఏ విధంగా చేస్తారు అన్నది బీజేపీ ఇప్పటికే స్పష్టంగా చెప్పడం లేదని దక్షిణాది పార్టీల నేతలు అంటున్నారు. అదే సమయంలో జీఎస్టీ పన్నుల విషయలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగిందా లేదా అని అంటున్నారు. ఈ రకమైన చర్చ కనుక మరింతగా ముదిరితే అసలుకే ఎసరు వస్తుంది అన్నది కమలానికి తెలుసు అంటున్నారు. అయితే బీజేపీ స్టాలిన్ మీద కానీ ఆ మీటింగుకు వెళ్ళి వచ్చిన వారి మీద కానీ విమర్శలు చేస్తే ఉపయోగం లేదని అంటున్నారు. బీజేపీ చేయాల్సింది ఏమైనా ఉంది అంటే సౌత్ కి అన్యాయం జరగకుండా తన చర్యల ద్వారానే ప్రజల విశ్వాసం పొందాలని అంటున్నారు.

# బాబు మీద కేసీఆర్ సెటైర్లు అందుకేనా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** టీడీపీ అధినేత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మీద ఉన్నట్టుండి ఉరమని పిడుగులా బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ భారీ సెటైర్ వేశారు. చంద్రబాబు గెలిచి పది నెలలుగా ఏపీకి సీఎం గా పనిచేస్తున్నారు. పైగా ఆయన నాలుగవ సారి సీఎం అయ్యారు. అయితే బాబు పొత్తుల వల్లనే గెలిచారు తప్ప సొంతంగా కాదని కేసీఆర్ హాట్ కామెంట్స్ చేశారు. బాబు విషయం ఇపుడు అప్రస్తుతం, పైగా ఆయన ఏపీకి చెందిన వారు, కానీ కేసీఆర్ తలచుకుని మరీ చంద్రబాబు మీద గురి పెట్టారు అంటే రాజకీయ దిగ్గజ నేతల మాటల వెనక అర్థాలు పరమార్థాలు వేరే ఉంటాయని అంటున్నారు. ఎన్డీయేతో బాబు జట్టు కట్టి గెలిచారు అన్నది కూడా కేసీఆర్ చెప్పారు. అంటే ఇక్కడ నోట్ దిస్ పాయింట్ గా ఎన్డీయేను పేర్కొనాలి అని అంటున్నారు. మూడు పార్టీలు కలిశాయి. బ్రహ్మాండమైన విజయాన్ని ఏపీలో నమోదు చేశాయి. అయితే ఇది ఏపీకే పరిమితం చేయాలని బీజేపీ అనుకోవడం లేదు. తెలంగాణాకి విస్తరించాలని చూస్తోంది. తెలంగాణాలో బీజేపీ రాజకీయంగా మంచి పొజిషన్ లో ఉంది. ఎట్టి పరిస్థితుల్లో 2028 చివరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలని అనుకుంటోంది. అందువల్లనే ఆ పాటీ ఏపీ ఫార్ములానే తెలంగాణాలో అమలు చేయాలని చూస్తోంది. తెలుగుదేశం పార్టీ తెలంగాణాలో ఉంది. జనసేనకి కూడా మంచి అభిమాన గణం యువత మద్దతు ఉంది. పైగా పవన్ క్రౌడ్ పుల్లర్, బాబు వ్యూహకర్త. ఈ రెండు పార్టీలను కలుపుకుని తెలంగాణాలో ఎన్డీయే కూటమి కట్టి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ని గద్దె దించి తాను ఎక్కాలని బీజేపీ భావిస్తోంది. తెలంగాణాలో చూస్తే కనుక టీడీపీకి లీడర్స్ లేకపోయినా క్యాడర్ ఉంది. నిజామాబాద్, నల్గొండ, ఖమ్మం, హైదరాబాద్ వంటి చోట్ల బలం ఉంది. ఇక ఉత్తర తెలంగాణాలో బీజేపీ బలపడుతోంది. పవన్ కి చరిష్మా ఉంది. ఇలా కూటమితో కనుక ఢీ కొడితే కాంగ్రెస్ ని ఓడించవచ్చు అని ప్లాన్ వేస్తోంది. దీని మీద ఇటీవల కాలంలో చర్చ అయితే సాగుతోంది. ఎన్డీయే కూటమి ప్రయోగాని జీ హెచ్ ఎంసీ ఎన్నికల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తారని అంటున్నారు. అదే కనుక జరిగితే ఇబ్బంది పడేది బీఅర్ఎస్ అని అంటున్నారు. ఎందుకంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి అన్ని వనరులకూ కొదవ లేదు. ఏపీలో అధికారంలో ఉన్న చంద్రబాబు వ్యూహాలకు తిరుగు ఉండదు, పవన్ అంటేనే యూత్ కి ఒక అట్రాక్షన్. మరి ఈ కాంబోని జనాలు కనుక మెచ్చితే కనుక దెబ్బ తినేది ముందు బీఆర్ఎస్ అని అంటున్నారు. బీఆర్ఎస్ కి 2024 పార్లమెంట్ ఎన్నికల్లోనే ఒక్క సీటు దక్కలేదు. బీజేపీ ఎనిమిది సీట్లు గెలుచుకుంది. అలాగే ఇటీవల రెండు ఎమ్మెల్సీ సీట్లు గెలుచుకుంది. అలా ఎన్నిక ఏది అయినా బీజేపీ అంతకంతకు బలపడుతోంది. బీఆర్ స్ ని చూశారు, కాంగ్రెస్ ని చూశారు, బీజేపీకి ఒక చాన్స్ ఇస్తే తప్పేంటి అన్నది జనాలు కనుక అనుకుంటే గులాబీ పార్టీకే షాక్ తగులుతుంది అన్నది కూడా ఉంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత ముందు జాగ్రత్తగానే చంద్రబాబు మీద కామెంట్స్ చేశారు అని అంటున్నారు. రేపటి రోజున ఎటూ బీజేపీ తో పాటు బాబు మీద కూడా విమర్శలు చేయాల్సి ఉంటుంది అన్నది గుర్తెరిగి ఇలా చేస్తున్నారు అని అంటున్నారు. తెలంగాణా వనరులను అంతా దోచుకోవడానికి వస్తున్నారు అని చెప్పడం ద్వారా మరో మారు సెంటిమెంట్ ని రాజేయాలని చూస్తున్నట్లుగా కూడా కనిపిస్తోంది. సొంతంగా ఒంటరిగా పోటీకి దిగుతామని కేసీఆర్ పైకి చెప్పారు కానీ ఎన్డీయే బలంగా మూడు పార్టీలతో వస్తే కాంగ్రెస్ అధికారంలో ఉంటే బీఆర్ఎస్ ఒంటరిగా ఢీ కొట్టగలదా అన్నది కూడా చర్చగా ఉంది. మొత్తానికి చూస్తే కనుక తెలంగాణాలో ఎన్డీయే కూటమి కనుక ఎంటర్ అయితే కేసీఆర్ డైరెక్ట్ గా చంద్రబాబు మీద ఘాటైన విమర్శలు చేస్తారు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# ఇదేం కొట్టుడు సామీ: ఉప్పల్‌లో ఇషాన్ కిషన్ మెరుపు సెంచరీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో భాగంగా రాజస్థాన్?తో జరుగుతోన్న మ్యాచ్?లో సన్ రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్స్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. స్పిన్నరా.. పేసరా అనే దానితో సంబంధమే లేకుండా రాజస్థాన్ బౌలర్లను ఊచకోత కోశారు. ముఖ్యంగా టీమిండియా యంగ్ బ్యాటర్ ఇషాన్ కిషన్ ఉప్పల్ స్టేడియంలో పరుగుల వర్షం కురిపించాడు. సెకండ్ డౌన్లో బ్యాటింగ్?కు వచ్చిన ఈ ఝూర?ండ్ డైనమేట్.. మెరుపు సెంచరీ చేశాడు. గ్రౌండ్ నలువైపులా ఫోర్లు, సిక్సర్లు బాదుతూ ఆర్ఆర్ బౌలర్లను ఉతికి ఆరేశాడు. కేవలం 45 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లు బాది సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఈ మ్యాచులో మొత్తం 46 బంతులు ఎదుర్కొన్న ఇషాన్ 11 ఫోర్లు, 6 సిక్సర్ల సహాయంతో 106 పరుగులు చేశాడు. లీగ్ తొలి మ్యాచులోనే కిషాన్ సెంచరీ చేయడం విశేషం. ఈ మ్యాచులో ట్రావిస్ హెడ్ 67, అభిషేక్ వర్మ 24, నితీష్ రెడ్డి 30, క్లాసెన్ 34 పరుగులతో రాణించడంతో సన్ రైజర్స్ హైదరాబాద్ 286 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఐపీఎల్ హిస్టరీలో ఇది సెకండ్ హాయెస్ట్ స్కోర్. ఫస్ట్ హాయెస్ట్ స్కోర్ 287 కూడా హైదరాబాదేది కావడం విశేషం. మరో రెండు పరుగులు చేసి ఉంటే తమ రికార్డ్?ను తామే ఎస్ఆర్?హెచ్ బ్రేక్ చేసేది.

2024 డిసెంబర్లో జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో 26 ఏళ్ల ఇషాన్‌ను సన్ రైజర్స్ హైదరాబాద్ దక్కించుకుంది. ఇతర ఫ్రాంచైజీలతో పోటీ పడి మరీ రూ11.25 కోట్ల భారీ ధరకు ఇషాన్ ను కొనుగోలు చేసింది. ఇషాన్?కు ఐపీఎల్?లో మంచి ట్రాక్ రికార్డు ఉంది. లాస్ట్ సీజన్లో ఇషాన్ కిషన్ లీగ్ లోనే మోస్ట్ పాపులర్ టీమ్ ముంబై ఇండియన్స్ తరుపున ఆడాడు. మెగా వేలంలో ఎస్ఆర్?హెచ్ ఇషాన్ ను సొంతం చేసుకుంది. ఎస్ఆర్ హెచ్ మేనేజ్మెంట్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని తొలి మ్యాచులోనే మెరుపు సెంచరీతో నిలబెట్టుకున్నాడు ఇషాన్ కిషన్.

# సన్ రైజర్స్ దెబ్బకు ఆర్చర్ విల విల.. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త బౌలింగ్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఉప్పల్ వేదికగా మన బ్యాటర్లు మరోసారి శివాలెత్తారు. రాజస్థాన్ తో జరుగుతున్న తొలి మ్యాచ్ లో సన్ రైజర్స్ బ్యాటింగ్ లో తడాఖా చూపించింది. కలిసొచ్చిన సొంతగడ్డపై ప్రత్యర్థి బౌలర్లను చితకబాదారు. ముఖ్యంగా ఇంగ్లాండ్ స్టార్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ కు చుక్కలు చూపిస్తూ అతనికి పీడకలనే మిగిల్చారు. హైదరాబాద్ బ్యాటర్ల ధాటికి ఆర్చర్ ఏకంగా 76 పరుగులు సమర్పించుకున్నాడు. నాలుగు ఓవర్ల ఫుల్ స్పెల్ వేసిన ఈ ఇంగ్లీష్ బౌలర్ ను ఏ ఓవర్ వదలలేదు. తొలి ఓవర్ లోనే 23 పరుగులు సమర్పించుకున్న ఆర్చర్.. ఆ తర్వాత 12, 22,23 పరుగులు ఇచ్చాడు. ధారాళంగా పరుగులిచ్చిన ఆర్చర్.. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త గణాంకాలు నమోదు చేశాడు. ఐపీఎల్ లో ఇప్పటివరకు ఒకే ఇన్నింగ్స్ లో అత్యధిక పరుగులు ఇచ్చిన రికార్డ్ మోహిత్ శర్మ పేరిట ఉంది. 2024 ఐపీఎల్ లో ఢిల్లీ క్యాపిటల్స్ మోహిత్ శర్మ బౌలింగ్ లో 73 పరుగులు పిండుకున్నారు. తాజాగా ఈ రికార్డును ఆర్చర్ 76 పరుగులతో బ్రేక్ చేశాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. సన్ రైజర్స్ బ్యాటింగ్ లో విరుచుకుపడింది. సొంతగడ్డపై రాజస్థాన్ కు చుక్కలు చూపించింది. వచ్చిన వారు వచ్చినట్టు చితక్కొట్టడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 286 పరుగులు చేసింది. తొలి సారి సన్ రైజర్స్ తరపున ఆడుతున్న ఇషాన్ కిషాన్ 45 బంతుల్లో సెంచరీ చేసి దుమ్ము లేపాడు. అతని ఇన్నింగ్స్ లో 6 సిక్సర్లు, 11 ఫోర్లు ఉన్నాయి. ట్రావిస్ హెడ్ (67) హాఫ్ సెంచరీతో మెరుపులు మెరిపించగా.. క్లాసన్(34), నితీష్ రెడ్డి (30) రాణించారు.

# రాయల్స్ కూడా బాదినా.... సన్ రైజర్స్ దే గెలుపు

- ఉప్పల్ స్టేడియంలో బౌండరీల వర్షం
- భారీ స్కోర్లు నమోదైన మ్యాచ్ లో ఎస్ఆర్ హెచ్ విజేత
- రాజస్థాన్ పై 44 పరుగుల తేడాతో గెలిచిన సన్ రైజర్స్



ఐపీఎల్2025లో సన్ రైజర్స్ హైదరాబాద్ విజయంతో శుభారంభం చేసింది. నేడు రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన భారీ స్కోర్ల మ్యాచ్ లో సన్ రైజర్స్ జట్టు 44 పరుగుల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్ హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 286 పరుగుల రికార్డు స్కోరు నమోదు చేసింది. ఇషాన్ కిషన్ (106 నాటౌట్) అద్భుత సెంచరీ సాధించడం ఇన్నింగ్స్ హైలైట్ గా నిలిచింది. ట్రావిస్ హెడ్ (67), క్లాసెన్ (34), నితీశ్ కుమార్ రెడ్డి (30), అభిషేక్ శర్మ (24) దూకుడుగా ఆడారు. అనంతరం, 287 పరుగుల ఛేజింగ్ లో రాజస్థాన్ రాయల్స్ కూడా ఏమాత్రం తగ్గేదే లే అన్నట్టుగా పోరాడింది. చివరికి 20 ఓవర్లలో 6 వికెట్లకు 242 పరుగులు చేసింది. ఓ దశలో ఇంపాక్ట్ ప్లేయర్ సంజు శాంసన్, వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ ధ్రువ్ జురెల్ క్రీజులో ఉన్నంత సేపు రాజస్థాన్ రాయల్స్ సంచలన విజయం సాధించేలా అనిపించింది. ఓ దశలో 50 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన రాజస్థాన్ జట్టును వీరిద్దరూ ముందుండి నడిపించారు. 4వ వికెట్ కు ఏకంగా 111 పరుగులు జోడించి సన్ రైజర్స్ ను భయపెట్టారు.

శాంసన్ 37 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సులతో 66 పరుగులు చేయగా... జురెల్ 35 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సులతో 70 పరుగులు చేశాడు. అయితే, శాంసన్ ను హర్షల్ పటేల్ అవుట్ చేయగా, జురెల్ వికెట్ ను జంపా తీశాడు. వీరిద్దరూ జట్టు స్కోరు 161 పరుగుల వద్దే వెనుదిరగడం రాజస్థాన్ రాయల్స్ ను దెబ్బతీసింది. చివర్లో హెట్మెయర్ (23 బంతుల్లో 42), శుభమ్ దూబే (11 బంతుల్లో 34 నాటౌట్) ధాటిగా ఆడే ప్రయత్నం చేసినా ఆ పోరాటం సరిపోలేదు. ఆరెంజ్ ఆర్మీ బౌలర్లలో సిమర్జిత్ సింగ్ 2, హర్షల్ పటేల్ 2, మహ్మద్ షమీ 1, ఆడమ్ జంపా 1 వికెట్ తీశారు. రాజస్థాన్ టీమ్ లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (1) తాత్కాలిక సారథి రియాన్ పరాగ్ (4), నితీశ్ రాణా (11) విఫలమయ్యారు.

ఈ మ్యాచ్ లో రాజస్థాన్ తొలి ఓవర్ నుంచే ధాటిగా ఆడినప్పటికీ కీలక సమయాల్లో వికెట్లు పడడంతో ఛేజింగ్ లో విఫలమైంది. అటు, రాజస్థాన్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ ఓ చెత్త రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగులు సమర్పించుకున్న బౌలర్ గా నిలిచాడు. ఆర్చర్ 4 ఓవర్లు విసిరి ఒక్క వికెట్ కూడా తీయకుండా 76 పరుగులు ఇచ్చాడు.



సాక్షి మాలిక్ యొక్క తాజా లుక్ కనిష్టంగా ఉన్నప్పటికీ విస్మరించడం అసాధ్యం

# బన్నీకి సన్ పిక్చర్స్ వాటా కూడా ఇస్తుందా?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. బడ్జెట్ ఎంత అన్నది ఇంకా క్లారిటీ రాలేదు గానీ వందల కోట్ల ప్రాజెక్ట్ అని తెలుస్తోంది. అయితే ఈసినిమాలో భాగస్వామ్యం కావాలని అల్లు అరవింద్ కొన్ని ప్రయత్నాలు చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. గీతా ఆర్ట్స్ ని సినిమాలో భాగం చేయాలని, సమ రృణగా వేయాలని ప్లాన్ చేసినట్లు వార్తలొచ్చాయి. కానీ అందుకు సన్ పిక్చర్స్ అంగీకరించలేదని తెలిసింది. ఇలా భాగస్వామ్యం కుదరకపోవడంతో బన్నీ ఆ సినిమా చేయడం లేదని కూడా మీడియాలో ప్రచారం జరిగింది. ప్రాజెక్ట్ రద్దవుతుందని...అందుకు కారణం ఒప్పందం కుదరకపోవడంతోనేనని కోలీవుడ్ మీడియాలో వార్తలొచ్చాయి. అటుపై కొన్ని రోజులకు బన్నీకి భారీ పారితోషికం ఆఫర్ చేసి అన్ని సమస్యలను పరిష్కరించుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. తాజాగా ఈ సినిమాకి బన్నీ 170 కోట్లకు పైగా పారితోషికం తీసుకుంటున్నట్లు వార్తలొస్తున్నాయి. అలాగే సినిమాలో 15 శాతం వాటా వచ్చేలా సన్ పిక్చర్స్ తో ఒప్పందం చేసుకున్నట్లు వినిపిస్తుంది. మరి ఇందులో నిజమెంతో తెలియాలి. బన్నీ కి పాన్ ఇండియాలో మంచి మార్కెట్ ఉంది. బన్నీ బ్రాండ్ తోనే సినిమా మార్కెట్ అయిపోతుంది. పుష్ప ఫ్రాంచైజీ 2000 కోట్లకు పైగా వసూళ్లను సాధించిన సంగతి తెలిసిందే. అందులో రెండవ భాగమే 1800 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. నార్త్ మార్కెట్ లో వందల కోట్లు రాబట్టింది. మొదటి భాగం కూడా నార్త్ రీజియన్ లోనే భారీ వసూళ్లను రాబట్టింది. ఈసారి తమిళ్ డైరెక్టర్-ప్రొడక్షన్ హౌస్ కావడంతో తమిళ్ మార్కెట్ పై కూడా గట్టిగానే గురి పెట్టే అవకాశం ఉంది. ఈనెలాఖరుకల్లా ప్రాజెక్ట్ గురించి అధికారికంగా విషయాలు తెలిసే అవకాశం ఉంది.



కృతి శెట్టి రెడ్ డ్రెస్‌లో సొగసైనదిగా కనిపిస్తోంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com